
www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00
Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి :1 | సంచిక : 345 | శుక్రవారం | 24 మే 2024



కేకేఆర్‌ను 'ఢీ' కొట్టెదెవరో?

8 లో..




# రిజర్వేషన్లు యధాతథం

## దళితులు, గిరిజనుల రిజర్వేషన్ల జోలికి వెళ్లం

- నా ప్రాణం ఉన్నంత వరకు వాటిని ఎవరూ లాగేసుకోలేరు
- భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్
- ముస్లిం ఓటు బ్యాంక్ కోసం ఇండియా కూటమి తహతహ
- హర్యానా ప్రచారంలో ప్రధాని మోడీ ఉద్వేగ ప్రసంగం

**చండీఘడ్, మే 23 :** భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ముస్లిం ఓటు బ్యాంక్ కోసం ఇండియా కూటమి తహతహ లాడుతోందన్నారు. అయితే దళితులు, గిరిజనలు రిజర్వేషన్లు యధాతథంగా ఉంటాయని, తన ప్రాణం ఉన్నంత వరకు వాటిని ఎవరూ లాగేసుకోలేరని అన్నారు. హర్యానా ప్రచరాంలో ప్రధాని మోడీ ఉద్వేగ ప్రసంగం చేశారు. తాను జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని ప్రధాని మోడీ

మిగతా 2 లో

# బౌద్ధ భిక్షువులకు తగిన గౌరవం

**బుద్ధుని సందేశం ఎప్పటికీ అవసరం**

**బుద్ధపూర్ణిమ సందర్భంగా సీఎం రేవంత్ సందేశం**



**ఖైరతా బాద్, ప్రజానావ:** తెలంగాణలో బౌద్ధ భిక్షువులకు తగిన గౌరవం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజ్యం, అధికారం ఉండి వాటిని కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారన్నారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉందని ఉద్ఘాటించారు. సికింద్రాబాద్‌లోని మహా బుద్ధ విహార్‌ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని తెలిపారు. ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థం ఉందని ఈ సూక్తిలో నుంచి ఎంతో స్ఫూర్తిని పొందారని చెప్పారు. ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని స్పష్టం చేశారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఒక పాఠశాలను నిర్వహించాలని తాను కోరుతున్నానని చెప్పారు. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయని అన్నారు. సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందన్నారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమన్నారు. బుద్ధుడి సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి చేరవేయడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం విరీది... అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.



## జూన్ 5 తరవాత బీఆర్ఎస్ దుకాణం బంద్

- కార్యకర్తలే పార్టీ నేతలపై తిరగబడతారు
- రాష్ట్ర సంపదను దోచుకుని చిప్పచేతికి ఇచ్చారు
- కవితపై 8వేల పేజీల చార్జిషీట్‌కు సమాధానం చెప్పండి
- కేటీఆర్ నోరు అదుపులో పెటుకోకుంటే ఖబడ్దార్
- మంత్రి కోమటిరెడ్డి ఘాటు విమర్శలు

3 లో..



## బాండ్ పేపర్లు రాసిచ్చి.. ఇంత దగానా

- వడ్లకు బోనస్ అడిగితే మొరుగుతున్నారంటారా
- రైతులు హైదరాబాద్‌కు వచ్చి ధర్నా చేస్తారని హెచ్చరిక
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీశ్ రావు
- జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన

2 లో..

## ఎన్నికలపై ఉన్న ధ్యాస ధాన్యం కొనుగోళ్లపై ఏది?

2 లో..

- ధాన్యం సేకరణ నత్తనడకన సాగడం దారుణం
- బీబీనగర్‌లో ఐకేపీ కేంద్రాలు పరిశీలించిన కిషన్ రెడ్డి



## తెలంగాణలో రెండు రోజులు వర్షాలు

- బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం
- 25న తుపానుగా మారే అవకాశాలు
- అండమాన్ దీవులకు విస్తరించిన నైరుతి
- వాతావరణ శాఖ వెల్లడి

3 లో..





## డ్రగ్స్ టెస్ట్‌లో దొరికిన నటి హేమ

- బ్లడ్ శాంపిల్స్‌లో డ్రగ్స్ నమూనాల గుర్తింపు
- నమూనాలా ఆధారంగా చర్య తీసుకునే ఛాన్స్

7 లో..

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు తుస్

మహిళలకు బస్సు ప్రయాణం కూడా అనుమానమే

ఎమ్మెల్సీగా రాకేశ్ రెడ్డిని గెలిపిస్తే మండలిలో కొట్లాడుతాం


హన్మకొండ సన్నాహక సభలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



## ఉత్తమ్‌పై ఆరోపణలు సత్యదూరం

- వైట్‌పేపర్ లాంటి వ్యక్తిపై ఇంక్ చల్లడం సరికాదు
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డిపై జగ్గారెడ్డి విమర్శలు

3 లో..



## చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్


- ఏడుకు చేరిన మృతుల సంఖ్య
- భారీగా ఆయుధాలు స్వాధీనం

2 లో..

# బాండ్ పేపర్లు రాసిచ్చి.. ఇంత దగానా

- వడ్లకు బోనస్ అడిగితే మొరుగుతున్నారంటారా
- రైతులు హైదరాబాద్‌కు వచ్చి ధర్నా చేస్తారని హెచ్చరిక
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీశ్ రావు
- జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన

**జగిత్యాల, ప్రజానావ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట భారాస ఎమ్మెల్యే మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ధాన్యం విక్రయం కోసం నెలరోజులుగా పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పర్యటించిన ఆయన.. పూడురులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వం 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ప్రస్తుతం 37 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారు. రైతులంతా హైదరాబాద్‌కు వచ్చి ఉద్యమం చేస్తామంటున్నారని పేర్కొన్నారు. వడ్లకు బోనస్ ఏమైందని అడిగితే.. వ్యవసాయ మంత్రి కొందరు మొరుగుతున్నారంటూ రైతులను కుక్కలతో పోలుస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు బాండ్ పేపర్‌పై రాసిచ్చి.. వడ్లకు బోనస్ ఇస్తామని ఇవాళ సన్నాలకు మాత్రమే ఇస్తామని ఇవాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. ఆరోజు వీరీరు రాసిచ్చిన బాండ్ పేపర్‌పై సంతకాలు పెట్టారు కదా? వీరీరు సంతకాలు పెట్టి.. నమ్మబలికి బాండ్ పేపర్లు ఇచ్చి.. చేతుల్లో పట్టుకొని ఇవాళ వడ్లకు బోనస్ ఏమందంటే చేతులెత్తేస్తున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ జగిత్యాల జిల్లాలో రైతులతో, వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడితే జిల్లా పరిధిలో 2.97లక్షల ఎకరాల్లో యాసంగిలో వడ్ల పండితే.. 2.80 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లే ఉన్నయ్. మిగితా 17వేల ఎకరాల్లో సన్నాలు సాగు చేశారు. అవి కూడా ఇంటిమందం సన్నాలు తిండిగింజల కోసం సాగు చేశారు. దానికి వీరీరు బోనస్ ఇచ్చేది ఏందీ? లక్ష్మారెడ్డి అనే రైతుతో మాట్లాడితే మా జగిత్యాలలో జై శ్రీరామ్ అనే సన్న వడ్లకు బయట రూ.2800-రూ.3వేలు కొనుగోలు చేస్తున్నరు. గవర్నమెంట్ ఇచ్చేది ఏందీ? ప్రైవేటులోనే కొనుగోలు చేస్తున్నారు. అందువల్ల రూ.500 కోసం ప్రభుత్వానికి అమ్మనే అమ్మరు. ఇదంతా మోసం ఉన్నది అని రైతు లక్ష్మారెడ్డి చెబుతూ వాపోతున్నరు. వాస్తవానికి దొడ్డు రకమైతే 25-30 క్వింటాళ్లు పండుతయ్. సన్న రకాల్కైతే 10-15 క్వింటాళ్లు పండుతయ్. దాదాపు పది క్వింటాళ్ల వరకు దిగుబడి తక్కువ. రోగాలు, పెట్టుబడి, నెలరోజుల కాలం ఎక్కువ. మన ప్రాంతంలో రైతులు పండిరచేది రూపాయికి 90 పైసలు దొడ్డు రకమే ఎక్కువ. మరి సన్నాలకు బోనస్ ఇస్తామంటే.. రైతులను మోసం చేయడం, దగా చేయడం.. రైతులను గుండెలపై తన్నడం తప్ప ఇంకోటి లేదు' అన్నారు. ఈ రైతులే చెబుతున్నరు ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ మమ్మల్ని మోసం చేస్తున్నది. అంటే ఇవాళ రైతులను అవమానపరుస్తున్నారని అంటూ నిలదీశారు. రైతులందరూ ముక్తకంఠంతో చెబుతున్నరు. మేమందరం హైదరాబాద్‌కు వస్తాం. పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని చెబుతున్నరు. దీనిపై స్పందించాలని అన్నారు. మొన్న లోక్‌సభ ఎన్నికల సమయంలో డబ్బాలో ఓటుపడేదాక ఏవీరీ మాట్లాడలేదు. ఇప్పుడు సన్నాలకే బోనస్ ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రైతులను మోసం చేస్తున్నరు. మంత్రులు మేల్కొనాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే వనపర్తిలో భారాస నేత శ్రీధర్ హత్య ఘటనను హరీశ్‌రావు ఈ సందర్భంగా ఖండిరచారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే దాడులు పెరిగాయని ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోనే ఇద్దరు భారాస నేతలు హత్యకు గురయ్యారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టలేదని స్పష్టం చేశారు. భారాస శ్రేణులు ధైర్యం కోల్పోవద్దని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.



# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు తుస్

- మహిళలకు బస్సు ప్రయాణం కూడా అనుమానమే
- ఉద్యోగుల నాలుగు డిఎలపై మాట్లాడడం లేదు
- ఎమ్మెల్సీగా రాకేశ్ రెడ్డిని గెలిపిస్తే మండలిలో కొట్లాడుతాం
- హన్మకొండ సన్నాహక సభలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**హనుమకొండ, ప్రజానావ :** కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో ఒకే ఒక హామీ మాత్రమే అమల్కైందని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ కూడా తుస్సేనని ఎద్దేవా చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హన్మకొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పట్ట భద్రుల ఉప ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు నాలుగు డీఏలు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. అందుకోసం అసెంబ్లీ, కౌన్సిల్‌లో భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా కలిసి పోరాడతాం. అందుకు ఎమ్మెల్సీగా రాకేశ్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. నారాయణ ఖేడ్‌లో ఉపాధ్యాయులపై లాఠీఛార్జి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది. నిరుద్యోగ భృతి హామీపై నిలదీస్తే.. అలా చెప్పలేదని అసెంబ్లీలో భట్టి విక్రమార్క అంటున్నారు. కరెంటు బిల్లులు, భూముల రిజిస్ట్రేషన్ ఫీజులు పెంచడానికి సిద్ధమవుతున్నారు. ఒక వైపు సంక్షేమానికి కోతలు.. మరో వైపు వాతలా? అన్ని వర్గాలను మోసం చేయడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయింది. అందుకే పట్టభద్రుల ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబితే కాంగ్రెస్ దారికొస్తుందని హరీశ్‌రావు అన్నారు. పట్ట భద్రుల సీట్ బీఆర్ఎస్ సొంతం చేసుకుంటుందని హరీష్ రావు అన్నారు. రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ప్రచారం చేయాలి. ఎమ్మెల్యే స్థానంలో ఎమ్మెల్సీ గెలిపించాలి. కాంగ్రెస్ పాలనలోఉచిత బస్సు పథకం తప్ప అన్నీ తుస్. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. రైతాంగాన్ని నిలువునా మోసం చేసింది. ఇందిరమ్మ ఇల్లు, పింఛన్, అమలు చేసుడు విస్మరించింది. విద్యార్థి, నిరుద్యోగుల, ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓటు తో బుద్ధి చెప్పాలి. ఉపాధ్యాయులపై నారాయణ ఖేడ్ లో లాఠీ ఛార్జి చేయడం సిగ్గుచేటు. వడ్లకు బోనస్ ఎగ్గొట్టిన కాంగ్రెస్ రైతు బిడ్డలు బుద్ధి చెప్పండి. సంక్షేమ పథకాలలో కోతలు, ధరలు పెంచి వాత పెడుతున్న రేవంత్ కు విద్యా వంతులు బుద్ధి చెప్పాలని ఆయన వ్యాఖ్యానించారు. తీన్మార్ మల్లన్న గొంతు ఎందుకు మూగబోయింది. ప్రశ్నించే గొంతు రాకేష్ రెడ్డికి పట్టభద్రులు ఓటు వేయాలి. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచిన బీజేపీ కి వాత పెట్టాలి. తెలంగాణ వాణి వినిపించాలంటే బీఆర్ఎస్ ను బలపర్చాలి. తెలంగాణ ఉద్యమ కార్లపై తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ కు పట్ట భద్రులు ఓటు వేయొద్దు. హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చాలని కుట్రలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వంకు గుణపాఠం చెప్పాలని అన్నారు. తెలంగాణ నీళ్లు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు తరలించాలని బీజేపీ కుట్రలకు కాంగ్రెస్ వత్తాసు పలుకుతోంది. 2వేల పడకల ఆసుపత్రి చివరి దశకు వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలంగాణ చిహ్నం ను తొలగించాలని కుట్రలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో పంటలు కొనేటోళ్ళు లేరు, కరెంట్ సరఫరాలో విఫలమయ్యారు. కాంగ్రెస్ అబద్దాలు, మోసాలను ప్రశ్నించడం రాకేష్ రెడ్డికి సాధ్యమని హరీష్ రావు పేర్కొన్నారు.

# రిజర్వేషన్లు యధాతథం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. రాజ్యాంగం కల్పించిన వారి హక్కులపై దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. హర్యానాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ రిజర్వేషన్లపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, ఇండియా కూటమి నాయకులు దేశం కన్నా వారి ఓటుబ్యాంకు ముఖ్యమని, ఈ వ్యక్తులు తమ ఓటు బ్యాంకు కోసం దేశాన్ని విభజించారని, వారు ఇండియాను విభజించి రెండు ముస్లిం దేశాలను సృష్టించారని అన్నారు. కలకత్తా హైకోర్టు 2010 తర్వాత జారీ అయిన ఓబీసీ సర్టిఫికేట్లను రద్దు చేసింది. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మోడీ విరుచుకుపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో వారు రాత్రికి రాత్రే ముస్లింలకు, చొరబాటుదారులకు ఓబీసీ సర్టిఫికేట్లు జారీ చేశారు. గత 10-12 ఏళ్లలో ముస్లింలకు జారీ చేసిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను హైకోర్టు రద్దు చేసింది. కలకత్తా హైకోర్టు నిర్ణయాన్ని సీఎం మమతా బెనర్జీ అంగీకరించడం లేదని, వారు ఓబీసీ రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇది ఇండియా కూటమి మనస్తత్వం అని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, టీఎంసీ, ఇతర ఇండియా కూటమికి చెందిన పార్టీలు వారి ఓటు బ్యాంకుకు మద్దతు ఇస్తున్నాయని, అయితే మోడీ జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని వీరికు భరోసా ఇస్తున్నానని మోడీ అన్నారు. ఇది రాజకీయ ప్రసంగం కాదని, అణగారిన వారి హక్కులకు తాను ఇచ్చే హామీ అని అన్నారు. 2010 తర్వాత పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను కలకత్తా హైకోర్టు బుధవారం రద్దు చేసింది. 1993 చట్టం ప్రకారం క్షఃఅల కొత్త జాబితాను సిద్ధం చేయాలని పశ్చిమ బెంగాల్ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను కోర్టు ఆదేశించింది. దాదాపుగా 5 లక్షల ఓబీసీ సర్టిఫికేట్లు రద్దయ్యాయి. 2010 తర్వాత ఓబీసీ కోటా కింద ఉద్యోగాల్లో ఉన్నవారు, వాటిని పొందే పక్రియలో ఉన్న వారు కోటా నుంచి మినహాయింపబడరు. వారి ఉద్యోగాలపై ఎలాంటి ప్రభావం ఉండదు. కలకత్తా హైకోర్టు తీర్పు తర్వాత, ఈ తీర్పును అంగీకరించ బోమని సీఎం మమతా బెనర్జీ అన్నారు.





# ఎన్నికలపై ఉన్న ధ్యాస ధాన్యం కొనుగోళ్లపై ఏదీ?

- ధాన్యం సేకరణ నత్తనడకన సాగడం దారుణం
- బీబీనగర్‌లో ఐకేపీ కేంద్రాలు పరిశీలించిన కిషన్ రెడ్డి

**భువనగిరి, ప్రజానావ:** సీఎం రేవంత్‌రెడ్డికి రైతులకంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఐకేపీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని, 45 రోజులుగా ధాన్యం వస్తున్నా.. కొనుగోలు పక్రియ వేగంగా జరగడం లేదని ఆరోపించారు. భువనగిరి నియోజకవర్గం బీబీనగర్ మండలంలోని రాఘవపూర్, రుద్రవెల్లి గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను కేంద్రమంత్రి గురువారం సందర్శించారు. కొనుగోళ్ల తీరుతోపాటు పీఏసీఎస్ కేంద్రంలో ధాన్యం కుప్పలను పరిశీలించారు. కొనుగోలు ఆలస్యం కావడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ పక్రియ నత్తనడకన సాగుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గతంలో ఈ విషయంలో భారాస మోసం చేసింది. అదే దారిలో హస్తం పార్టీ నడుస్తోంది. రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరి' అన్నారు. దొడ్డు వడ్లు సాగు చేస్తే బోనస్ ఇవ్వబోమని ఇప్పుడు రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? అన్నదాతలకు రుణమాఫీ లేదు.. బోనస్ లేదు. కాంగ్రెస్ సర్కారు తీరుతో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. దేవుడి వీరీద ఒట్టు పెడితే వ్యవసాయదారులకు న్యాయం జరగదు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రతి గింజ కొనడానికి సిద్ధంగా ఉంది' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుల్లో వ్యతిరేకతను మూటగట్టుకునేందుకు భారాసకు పదేళ్లు పడితే... కాంగ్రెస్‌కు 5 నెలలే పట్టింది. దొడ్డు వడ్ల రైతులకు అన్యాయం చేస్తే భాజపా సహించదు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలి. రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి. బ్యాంకర్లు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదు. కానీ, ఆ పార్టీ నేతలు దిల్లీకి సూట్‌కేస్‌లు మోసుకెళ్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే గద్దె దిగాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డి వెంట భాజపా జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, భాజాపా ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కిసాన్ మోర్చా నాయకులు గోలీ మధుసూదన్ రెడ్డి, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పడమటి జగన్మోహన్ రెడ్డి, ఎన్నం శివకుమార్, తదితరులు ఉన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఏడుకు చేరిన మృతుల సంఖ్య
- భారీగా ఆయుధాలు స్వాధీనం

**హైదరాబాద్, ప్రజానావ:** ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి కాల్పులతో దద్దరిల్లాయి. మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా, నారాయణపూర్ జిల్లా సరిహద్ద ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్కైట్లు మ-రణించారు. భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంద్రావతి ఏరియా కమిటీ, నారాయణపూర్, దంతెవాడ, బస్తర్ జిల్లాలకు చెందిన డీఆర్జీ, బస్తర్గ ÷ట్కెర్స్‌తో పాటు ఎస్టీఎఫ్ బృందాలపై కాల్పులు జరగడంతో ఎన్‌కౌంటర్ మొదల్కెంది. ఇప్పటికే ఏడుగురు నక్సల్స్ మరణించగా, 12 మంది నక్సల్కెట్లు గాయపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది. నారాయణపూర్ బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో లాటూన్ నంబర్ 16, ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన నక్సల్కెట్లు సంచరిస్తున్నారనే సమాచారంతో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలోనే ఇరు వర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 100కు పైగా నక్సల్కెట్లు ఎన్‌కౌంటర్ల లో మరణించారు. రెండు వారాల క్రితం బీజాపూర్ పిడియా గ్రామ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు. అంతకుముందు ఏప్రిల్ 16న కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏకంగా 29 మంది నక్సల్కెట్లు మరణించారు.

# రూ.800 కోట్లు వసూలు

- బియ్యం టెండర్లలో అవకతవకలు
- ఆధారాలతోనే మాట్లాడుతున్నానని మహేశ్వర్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ప్రజానావ:** సన్నబియ్యం టెండర్ల విషయంలో తన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, మంత్రి ఉత్తమ్ తన అనుయాయులకు టెండర్లు కట్టబెట్టారని మరోమారు బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉత్తమ్ స్పందన కోసం బుధవారం పొద్దుపోయేదాకా ఎదురు చూసిన.. నేను వాస్తవాలు చెప్పాను కాబట్టే ఉత్తమ్ మొహం చాటేశారని వ్యాఖ్యానించారు. గురువారం ఆయన వీరీడియాతో మాట్లాడుతూ.. ఏం చేయాలో తెలియక నాపై పోలీస్ కేసు పెట్టించారని, ఉత్తమ్‌కు చేతన్కైతే బహిరంగ చర్చకు రావాలన్నారు. లేదా సిట్టింగ్ జడ్జితో కమిటీ వేసిన సరే సాక్ష్యాధారాలతో నిరూపించ డానికి రెడీ గా ఉన్నానని, సివిల్ సప్లై లో ఉన్న అవకతవకలు ఏ విధంగా సరి చేస్తారో చెప్పాలన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రెస్ వీరీట్ పెట్టమంటే పెట్టానని జగ్గారెడ్డి చెబుతున్నారని, సివిల్ సప్లై వీరీద జగ్గారెడ్డికి అవగాహన ఉండొచ్చు అని ఆయన మండిపడ్డారు. పోలీస్ కేసుల వల్ల సమస్య పరిష్కారం కాదని, 25%-1-24 న ఇచ్చిన జీవో లో స్పష్టంగా టెండర్ ప్రాసెసింగ్ చేయాలని చెప్పారన్నారు. అదే రోజు గ్లోబల్ టెండర్ పిలిచారని, గ్లోబల్ టెండర్ కోసం వివిధ రాష్ట్రాల నుంచి కొంత మంది వచ్చింది నిజం కాదా..? అదే రోజు కొంత మంది మిల్లర్లను పిలిచి ఏం చేశారో ఆధారాతో బయట పెట్టమంటారా..? కమిషన్ చౌహాన్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు చెప్పాలన్నారు. క్వింటాలుకు 216 రూపాయాలు రైస్ మిల్లర్లు ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేసింది నిజం కాదా..? అని ఆయన ప్రశ్నించారు. వీరీరు చేసిన వసూళ్ల అరాచకం బయట పెట్టమంటారా..? అని ఆయన అన్నారు. అంతేకాకుండా..'ఉత్తమ్ కు దమ్ము ధైర్యం ఉంటే చర్చకు ఎందుకు రావడం లేదో చెప్పాలి. పోలీస్ కేసులకు, లీగల్ యాక్షన్లకు భయపడే వాడు కాదు ఏలేటి. కాలేజీలను, కోట్ల ఆస్తులను వదులుకొని రాజకీయాలపై మక్కువతో రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తిని.. 35 లక్షల మెట్రిక్ టన్నుల వీరీద 216 రూపాయలు వసూళ్లు జేస్తే 8 వందల కోట్లు వసూళ్లు చేశారా లేదా..? 60 రోజుల వుతున్న ధాన్యాన్ని ఎందుకు లిఫ్ట్ చేయడం లేదు. క్వింటాల్ కు 5 వేల 700 పెట్టి కొనడం వెనక మతలబు ఏంటో చెప్పాలి. ఒక్కొక్క చిట్టా మొత్తం విప్పుతా, నా దగ్గర పూర్తి సమాచారం ఉంది..' అని మహేశ్వర్ రెడ్డి అన్నారు.

# ప్రజ్వల్.. వెంటనే పోలీసులకు లొంగిపో

- న్యాయ ప్రక్రియను ఎదుర్కోవాల్సిందే
- ఇది నా అర్డర్.. మనవడు ప్రజ్వల్‌కు దేవేగౌడ హెచ్చరిక

**బెంగళూరు, మే 23 :** రాసలీల వీడియోల్లో అడ్డంగా దొరికిపోయిన తన మనవడు, హాసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వెంటనే భారత్ తిరిగి వచ్చి.. పోలీసులకు లొంగిపోవాలని అతడి తాత, మాజీ ప్రధాని దేవగౌడ సూచించారు. లేకుంటే తన ఆగ్రహాన్ని చవి చూడాల్సి ఉంటుందని ప్రజ్వల్‌ను ఆయన హెచ్చరించారు. మై వార్నింగ్ టు ప్రజ్వల్ రేవణ్ణ పేరుతో గురువారం ఎక్స్ వేదికగా తాను రాసిన లేఖను దేవగౌడ పోస్ట్ చేశారు. నీవు నా సహనాన్ని పరీక్షించవద్దు. ఎక్కడ ఉన్నా తిరిగి రావాలి. న్యాయ పక్రియను ఎదుర్కోవలసి ఉందని ప్రజ్వల్‌కు ఈ సందర్భంగా దేవగౌడ సూచించారు. అయితే ఈ లేఖ ద్వారా ప్రజ్వల్‌ను తాను అభ్యర్థించడం లేదని.. హెచ్చరిస్తున్నానని దేవగౌడ స్పష్టం చేశారు. ఈ విషయంలో తనతోపాటు తన కుటుంబ సభ్యుల ఆగ్రహాన్ని సైతం ప్రజ్వల్ ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. తనపై అతడికి ఏ మాత్రం గౌరవం ఉన్నా వెంటనే తిరిగి రావాలని ఆకాంక్షించారు. గత కొన్ని వారాలుగా తన పట్ల, తన కుటుంబ సభ్యుల పట్ల ప్రజలు చాలా ఆగ్రహంతో తీవ్ర ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. కానీ వారిని ఆ ఆరోపణలు చేయవద్దని వారించనని చెప్పారు. అలాగే వారితో వాదనలకు దిగే ప్రయత్నం కూడా చేయనని తెలిపారు. కానీ ప్రజ్వల్ వ్యవహారంలో నిజాలు వెలుగులోకి వచ్చే వరకు తాను వేచి చూస్తానని దేవగౌడ అన్నారు. అదే విధంగా ప్రజ్వల్ చేసిన పనులు తనకు తెలియదంటూ ప్రజలను బుజ్జగించే ప్రయత్నం సైతం తాను చేయనని స్పష్టం చేశారు. ప్రజ్వల్ విదేశీ ప్రయాణం సంగతి కూడా తనకు తెలియదని ఈ సందర్భంగా దేవగౌడ తెలిపారు. కానీ తన మనసాక్షికి జవాబు చెప్పుకోవాల్సి ఉందన్నారు. ఆ దేవుడినే నమ్ముతానని.. వాస్తవమేమిటన్నది ఆ దేవుడికే తెలియాలని దేవగౌడ చెప్పారు. సార్వత్రిక ఎన్నికల వేళ.. జేడీ(ఎస్) ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ రాసలీల వీడియోలు వేలాదిగా బహిర్గతమయ్యాయి. అయితే అవి బహిర్గమైన వెంటనే.. ప్రజ్వల్ జర్మనీ వెళ్లిపోయారు. దీంతో ఎన్నికల వేళ.. ప్రజ్వల్ వ్యవహారం ప్రతిపక్షాలకు అస్త్రంగా మారాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, జేడీఎస్ కలిసి కర్ణాటకలో పోటీ చేస్తున్నాయి. ఆ క్రమంలో ఆ రెండు పార్టీలను లక్ష్యంగా చేసుకుని ఇండియా కూటమిలోని పార్టీలు విమర్శనాస్త్రాలు సంధించాయి. ఇక ప్రజ్వల్ రేవణ్ణను భారత్‌కు తీసుకు వచ్చేందుకు కేంద్రం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది.

# పార్వతీ బరాజ్‌ను సందర్శించిన కేంద్ర బృందం

**పెద్దపల్లి, ప్రజానావ:** పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల పార్వ తీ బరాజ్‌ను గురువారం సీడబ్ల్యూపీఆర్ఎస్ (సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్) బృందం సభ్యులు సందర్శించారు. పుణెళి నుంచి వచ్చిన టీం సభ్యులు స్థానిక ఇంజినీరింగ్ అధికారులతో కలసి బరాజ్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బరాజ డౌన్ స్టీమ్‌ను, బరాజ్‌లోని పియర్ 60వ గేటును క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపు గంట పాటు ప్రాజెక్టులో కలియతిరిగారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సందర్భంలో స్థానిక ఇంజినీరింగ్ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్వతీ బరాజ్ సందర్శనలో బృందం సభ్యులు జేఎన్ ఎడ్లబడ్కర్, డాక్టర్ ప్రకాశ కే పాలే, డాక్టర్ డీజీ నాయుడుతో పాటు స్థానిక ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**మరిపెడ సన్నాహక సభలో మంత్రి తుమ్మల పిలుపు**



**మహబూబాబాద్, ప్రజానావ:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి తుమ్మ ల నాగేశ్వరరావు అన్నారు. మేధావులు, గ్రాడ్యు యేట్లు మల్లన్నకు అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు. మల్లన్నను సోనియా, ఖర్గే ఎంపిక చేశారని.. తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడారు. పోరాటం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తల కు ఉందని నిరూపిద్దాం. అభ్యర్థి ఎవరైనా సరే పార్టీ ఆదేశాలను అమలు చేసే కార్యకర్తలు, నాయకులు ఉండటం కాంగ్రెస్ పార్టీ అదృష్టం. అధికార పార్టీ బెదిరింపులకు, కేసులకు భయ పడకుండా ఒంటరి పోరాటం చేసిన వ్యక్తి మల్లన్న. మూడు జిల్లాల్లో ఉన్న ఎంఎల్ఏ లు మెజారిటీ ఇస్తాం అంటున్నారు.. మన డోర్నకల్ నియోజకవర్గం ఎక్కువ ఇవ్వాలన్నారు. మీరిచ్చిన మనో ధైర్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం మా వంతు కృషి చేస్తాం అని మంత్రి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మా రైతుల మనో ధైర్యం దెబ్బతీసే విధంగా మాట్లతున్నారని మంత్రి నాగేశ్వర రావు అన్నారు. అయినా సరే మొలకలు వచ్చి న ధాన్యం కొనుగోలు చేయాలని అధికా రుల ను ఆదేశించాం. గతంలో 45 రోజుల్లో రైతుల కు డబ్బులేశారు. మేము 4 రోజుల్లో వేస్తు న్నాం. సన్న వడ్లకు బోనస్ ఇచ్చాం. దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇస్తామని తెలియ చేస్తు న్న. మల్లన్నకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. మీరు ఎప్పటిలాగే గత ప్రభుత్వంను నిలదీసి ట్లే తప్పు చేసిన ప్రభుత్వాన్ని నిలదీయాలని మల్లన్నను మంత్రి తుమ్మల కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామచందర్ నాయక్, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు.

## జూన్ 5 తరువాత

**కార్యకర్తలే పార్టీ నేతలపై తిరగబడతారు**

**రాష్ట్ర సంపదను దోచుకుని చిప్పచేతికి ఇచ్చారు**

# భారాసా దుకాణం బంద్

- కవితపై 8వేల పేజీల చార్జిషీట్‌కు సమాధానం చెప్పండి
- కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోకుంటే ఖబర్దార్
- మంత్రి కోమటిరెడ్డి ఘాటు విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ:** ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే జూన్ 5 తర్వాత భారాస దుకాణం మూతపడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం భారాస నేతలను ఆ పార్టీ కార్యకర్తలే వెంటపడి కొడతారన్నారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు. రాష్ట్ర సంపదనంతా దోచుకున్నది చాలక కేసీఆర్ కుటుంబం దిల్లీకి వెళ్లింది. అవినీతి చేయకుండానే భారాస ఎమ్మెల్సీ కవితపై 8 వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పుల ఖజానా మాత్రమే ఇచ్చారని మండిపడ్డారు. ఇకపోతే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకోవాలంటూ కేటీఆర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరోసారి తమ ముఖ్యమంత్రి రేవంత్‌ని తిడితే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. కేటీఆర్ బచ్చా అని.. తండ్రి పేరు చెప్పుకుని మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. కానీ, రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా గెలిచి లీడర్ అయ్యారని పేర్కొన్నారు. రేవంత్ వయసులో పోలిస్తే కేటీఆర్ చిన్న పిల్లాడు అని వ్యాఖ్యానించారు. సిరిసిల్లలో కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టి కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల రిజల్ట్స్ తరువాత బీఆర్ఎస్ భూస్థాపితం అవడం ఖాయం అని అన్నారు. మేడిగడ్డ మాదిరిగానే బీఆర్ఎస్ పార్టీ కూలిపోవడం ఖాయం అన్నారు. కేసీఆర్ కూతురు కవిత చేసిన పనికి రాష్ట్రం పరువు పోతోందని వ్యాఖ్యానించారు. 5వ తేదీ నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలే కేటీఆర్, హరీష్ రావునితరిమి కొడుతారని అన్నారు. నందినగర్ నుండి కారులో న్యూట్రల్‌లో వెళ్లినా అసెంబ్లీకి చేరుకోవచ్చునని.. కట్టే పట్టుకొని అసెంబ్లీకి రాలేదు కానీ, బీజేపీ కోసం కెసిఆర్ బస్సులో తిరిగారని కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. అసలు తెలంగాణ కోసం కొట్లాడింది తామేనని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి రెండు మూడు స్థానాల్లో డిపాజిట్ వస్తుందని.. అన్ని స్థానాల్లో ఓడిపోతుందని మంత్రి కోమటిరెడ్డి జోస్యం చెప్పారు. 12 రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ లేకుండా పోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి లీడర్, క్యాడర్ లేకుండా పోతారని అన్నారు. 5వ తేది తర్వాత తెలంగాణ భవన్‌కి తాళం వేసుకోవాల్సి వస్తుందన్నారు. కవితకు బెయిల్ రావట్లేదని కేటీఆర్ పూర్తిగా ఫ్రస్టేషన్‌లోకి వెళ్లారని.. అందుకే ఇష్టారీతిన తమ ప్రభుత్వంపై కారుకూతలు కూస్తున్నారంటూ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నందుకు మా రేవంత్‌ని తిడుతున్నావా? 500 రూపాయలకు సిలిండర్, ఉచిత విద్యుత్ ఇవ్వడమే మేం చేస్తున్న పాపమా? హాస్టల్స్, పేదవారికి ఇచ్చే ఉచిత బియ్యం పూర్తిగా సన్నబియ్యం ఇద్దామనుకోవడం తప్పా? మేం ఇచ్చిన నోటిఫికేషన్ కాంగ్రెస్ క్లెయిమ్ చేసుకుంటుంది అంటున్నావ్. మరి మీరే ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. మా ముందు చూపుతోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది. కేసీఆర్ చేసిన పనికి మూడు డ్యాములు కొట్టుకొని పోయే ప్రమాదం ఉందని నిపుణులు చెప్తున్నారు. కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలు వృధా చేశారు. వైన్ షాపుల పేరు మీద కేసీఆర్ నాన్ రిఫండబుల్ పైసలు గుంజిండు. ఏకకాలంలో రుణమాఫీ చేయ-ంబోతున్నాం. మల్లన్నపై కేసులు ఉన్నాయని అంటున్నావ్.. మీ చెల్లిపై 8000 పేజీల ఛార్జ్ షీట్‌పై ఏమంటావ్ కేటీఆర్? మహేశ్వ ర్‌రెడ్డి ఏం పైరవీ చేసుకొని పదవి తెచ్చుకున్నారు? ఆయన పేరు పలకాలంటే సిగ్గుగా ఉంది?' అని కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. తెలంగాణ బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ డిపార్ట్‌మెంట్‌కి వెళ్లినా మహేశ్వర్ రెడ్డి ఆర్టీఐ అప్లికేషన్లే ఉంటున్నాయని అన్నారు. బ్లాక్ మెయిల్ చేసి పైసలు సంపాదించాలని మహేశ్వర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. ఆర్టీఐలు కోరుతున్న మహేశ్వర్ రెడ్డి.. నిర్మల్ నియోజకవర్గానికి ఏం కావాలని ఒక్కసారైనా అడిగారా? అని మంత్రి ప్రశ్నిం చారు. ఇకపోతే జిల్లాల్లో మున్సిపాలిటీల అనుమతులు లేకుండానే భారాస కార్యాలయాలు నిర్మించారు. ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు 14 అంతస్తులు మించరాదని నిబం ధనలు చెబుతున్నాయి. ఎల్బీనగర్ ఆస్పత్రి స్థలానికి ఎన్‌వోసీ లేకుండా నిర్మాణం చేపట్టారు. అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాలని గత ప్రభుత్వాన్ని కోరాం. ఆడిటోరియానికి కాళోజీ పేరు పెట్టాలంటే పెట్టలేదు. నల్గొండ జిల్లాకు ఎస్ఎల్‌బీసీ సొరంగం మంజూరు చేయిస్తే.. భారాస ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శలు చేశారు. ఇచ్చిన హామీలను ప్రాధాన్య క్రమంలో నెరవేర్చుకుంటూ వెళ్తున్నామని, వేసవిలో వడగళ్ల వాన కారణంగా పంటనష్టం జరిగితే రైతులకు రూ.1500 కోట్ల పరిహారం చెల్లించినట్లు వెల్లడించారు.

## ఉత్తమ్‌పై ఆరోపణలు సత్యదూరం

- వైట్‌పేపర్ లాంటి వ్యక్తిపై ఇంక్ చల్లడం సరికాదు
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డిపై జగ్గారెడ్డి విమర్శలు




**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ మంత్రులు అంతా కలసి కట్టుగా ఉన్నారని, నేతల్లో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తమ కెప్టెన్ సీఎం రేవంత్ రెడ్డి, రేవంత్ నేతృత్వంలో టీమ్ ప్రజల కోసం పనిచేస్తోందని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ఐదేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, అందులో సందేహాలకు తావులేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని తేల్చి చెప్పారు. కొందరు కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డిపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ లేకున్నా.. ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ తెల్లని కాగితం వంటి వారని, అనవసరంగా ఎందుకు ఇంకు చల్లుతారని ప్రశ్నించారు. బట్ట కాల్చి ఉత్తమ్ మీద వేయడం కరెక్ట్ కాదని మహేశ్వర రెడ్డికి సూచించారు. ఉత్తమ్‌ను ఇబ్బంది పెట్టడంలో మహేశ్వర రెడ్డికి ఒనగూరే ప్రయోజనం ఏంటో అర్థం కావడం లేదన్నారు. బీజేఎల్పీ నేత అయినప్పటికీ మహేశ్వర రెడ్డికి తగిన గుర్తింపు లభించలేదని జగ్గారెడ్డి విమర్శించారు. గుర్తింపు కోసమే ఉత్తమ్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన చేసే ఆరో పణలకు సంబంధించి ఆధారాలు ఉంటే మీడి యా ముందు పెట్టాలని సవాల్ విసిరారు. లే దంటే సైలెంట్‌గా ఉండాలని కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని స్పష్టం చేశారు.

## నైట్ విజన్‌తో ఎ-130ఏ విమానం విజయవంతంగా ల్యాండ్

**న్యూఢిల్లీ, మే 23:** ఈస్టర్న్ సెక్టార్‌లోని అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్‌లో నైట్ విజన్ గాగుల్స్‌ని ఉపయోగించి ఎ-130ఏ విమానాన్ని విజయవంతంగా ల్యాండ్ చేసి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మరో మైలురాయిని సాధించింది. ఈ విజయాన్ని ఐఏఎఫ్ ఎక్స్‌లో ప్రకటించింది. ఇందుకు సంబంధించి రెండు వీడియోలను షేర్ చేసింది. వ్యూహాత్మక ఎయిర్‌లిఫ్ట్, ఎయిర్ క్రాఫ్ట్ ఇండక్షన్‌తో భారత వైమానిక దళ సామర్థ్యాలు గణనీయమైన వృద్ధిని సాధించాయి. ఈ విమానాలు కోవిడ్-19 మహమ్మారి సమయంలో వ్యాక్సిన్‌ల సరఫరాలో, ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించడంలో కీలకంగా వ్యవహరించాయి. ఎ-130ఏ అనేది రెండు పైలట్ ఫ్లైట్ స్టేషన్, షార్ట్ టేక్ ఆఫ్, ల్యాండింగ్ సామర్థ్యాలను కలిగి ఉన్న అత్యాధునిక విమానం. ఇది నైట్ విజన్ గాగుల్స్ ఇన్‌ఫ్రారెడ్ థర్మల్ ఇమేజరీని ఉపయోగించి అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకుని, పగలు రాత్రి కార్యకలాపాలకు వీలు కల్పిస్తూ పూర్తిగా సమీకృత డిజిటల్ ఏవియానిక్స్‌తో అమర్చి ఉంటుంది. వీటితో పాటు విమానంలో కలర్ మల్టీఫంక్షనల్ లిక్విడ్ క్రిస్టల్ డిస్‌ప్లేలు, హెడ్-అప్ డిస్‌ప్లేలు అధునాతన నావిగేషన్ సిస్టమ్‌లు, డ్యూయల్ ఇనర్షియల్ నావిగేషన్, ఉఖాలు ఉన్నాయి.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- 25న తుఫానుగా మారే అవకాశాలు
- అండమాన్ దీవులకు విస్తరించిన నైరుతి
- వాతావరణ శాఖ వెల్లడి



**హైదరాబాద్, ప్రజానావ:** పశ్చిమ మధ్య, దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని, శనివారం నాటికి మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం వాతావరశాఖ తెలిపింది. ఈ నెల 25న తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారే అవకాశాలు ఉన్నాయని.. 26 నాటికి పశ్చిమ బెంగాల్ తీరానికి తుఫాను చేరుతుందని పేర్కొంది. బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు విస్తరించాయి. ఈ క్రమంలో తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, హన్మకొండ, జనగామ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇక శనివారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

## నేడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విత్తన మేళా

**హైదరాబాద్, ప్రజానావ:** వానాకాలం సీజన్ సందర్భంగా రైతులను నకిలీ విత్తనాలపై అప్రమత్తం చేసి, మేలైన వంగడాలు అందించాలని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్ణయించింది. ఇందుకోసం ఈ నెల 24న రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో, జగిత్యాల, పాలెం, వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, 16 కృషి విజ్ఞాన కేంద్రా (కేవీకే)ల్లో విత్తన మేళాలను నిర్వహించనుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మేళా శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. వ్యవసాయ పరిశోధనా మండలి సంస్థలు ఐఐఎంఆర్, ఐఐఓఆర్, ఐఐఆర్‌ఆర్‌లతోపాటు వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య శాఖలు ఇందులో పాల్గొననున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జరిగే విత్తనమేళాల్లో 16 పంటల్లో 67 రకాలకు సంబంధించి దాదాపు 12 వేల క్వింటాళ్ల విత్తనాలను రైతులకు విక్రయించేందుకు అందుబాటులో ఉంచనున్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతపై రైతుల సందేహాలు తీర్చటానికి ఆయా పంటల ప్రధాన శాస్త్రవేత్తలతో చర్చాగోష్ఠి ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించిన ప్రదర్శన సైతం నిర్వహిస్తున్నామని వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకుడు రఘురామిరెడ్డి తెలిపారు.

## కోకాపేటలో అక్రమంగా నిర్మాణాలు

- అనుమతులకు భిన్నంగా భవనాలు
- బందోబస్తు మధ్య కూల్చివేసిన మున్సిపల్ సిబ్బంది

**రంగారెడ్డి, ప్రజానావ:** నార్సింగి మున్సిపాల్టీలోని అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండీఏ ఉక్కుపాదం మోపింది. కోకాపేట గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలను హెచ్ఎండీఏ, మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు. నిబంధనలకు విరుద్ధంగా భవన యజమానులు జీ ప్లస్ 3 అనుమతులు తీసుకొని ఆరు అంతస్థులు నిర్మించారు. గురువారం ఉదయం నుంచి అధికారులు కూల్చివేతలు కొనసాగించారు. అయితే భవన యజమానులు మున్సిపల్, హెచ్ఎండీఏ అధికారులను అడ్డుకున్నారు. దీంతో అధికారులతో నిర్వాహకులు వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలో చుట్టుపక్కల ప్రాంతాల్లో పోలీసులు మోహరించారు. నార్సింగి మున్సిపాల్టీ పరిధిలో తప్పకుండా అనుమతులు తీసుకోవాలని సూచిస్తున్నారు. మున్సిపాల్టీలో దరఖాస్తు చేసుకున్న తర్వాత అనుమతి పొందిన తర్వాత నిర్మాణాలు చేపట్టుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. అనుమతులు తీసుకోకుండా కట్టిన భవనాలను కూల్చివేస్తామని ఆయా నిర్వాహకులకు అధికారులు వార్నింగ్ ఇచ్చారు. కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా ఆరు నుంచి ఏడు అంతస్థుల భవనాలను నిర్మిస్తున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా ధాన్యం కొనుగోళ్లు

**7,172 సెంటర్లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**

**పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్**

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే పెద్ద సంఖ్యలో కొనుగోళ్లు జరిగినప్పుడు చిన్న చిన్న లోపాలు జరగడం సహజమని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై చౌహాన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు పూర్తి కావొస్తోందన్నారు. ధాన్యం కొన్న తర్వాత రైతులకు డబ్బులు పడ్డాయా లేదా అనేది ప్రతీ సెంటర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నాం. 7,172 సెంటర్‌లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. తెలంగాణ బియ్యానికి మంచి బ్రాండ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ధాన్యం తరుగు అనేది అవాస్తవం.. కొనుగోలు కేంద్రాల వద్ద క్లీనింగ్ మిషన్లు పెట్టాము. క్లీనింగ్ ఉన్న ధాన్యంలో ఒక్క కిలో కూడా కటింగ్ లేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం క్లీన్‌గా ఉండాలని ఆదేశాలు ఉన్నాయి. ధాన్యంలో మట్టి, చిన్న రాళ్ళు, డస్ట్ ఉంటే సమస్య వస్తుంది. బకాయిలు ఉన్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వలేదు. కొంత మంది మిల్లర్ల వద్ద కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. అందుకే వాళ్లకు ధాన్యం ఇవ్వలేదు. నీతినిజాయితీగా పని చేస్తున్నాం. మిల్లర్ల వద్ద డబ్బులు అధికారులు డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు చేయడం సరికాదు. ఆధారాలుంటే నిరూపించాలన్నారు. మాపై అసత్య ఆరోపణలు చేయడం వల్ల మాకే కాదు రైతులకు కూడా ఇబ్బంది అవుతుంది. ఆధారాలు లేని అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని చౌహాన్ హెచ్చరించారు.

## బీజేపీ ఎంపీ జయంత్ సిన్హాకు నోటీసులు

**ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోవడంపై ఆక్షేపణ**

**రాంచీ, మే 23:** ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదంటూ పార్టీ ఇచ్చిన షోక్ నోటీసుపై బీజేపీ సీనియర్ నేత, హజారీబాగ్ ఎంపీ జయంత్ సిన్హా స్పందించారు. షోకాజ్ నోటీసు చూసి ఆశ్చర్యపోయానన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయలేదని, ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదో వివరణ అడుగుతూ బీజేపీ జార్ఖండ్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాహు షోకాజ్ నోటీసు జారీ చేశారన్నారు. వ్యక్తిగత కారణాత రీత్యా తాను విదేశాల్లో ఉండటంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉపయోగించుకున్నట్లు ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు. షోకాజ్ నోటీసుపై రెండు పేజీల వివరణతో కూడిన లేఖను జయంత్ సిన్హా అందజేశారు. షోకాజ్ నోటీసు చూడగానే తాను షాకయ్యానని.. ఆ లేఖ మీడియాలో ప్రత్యక్షమవ్వడంతో మరింత ఆశ్చర్యానికి గురయ్యానని సిన్హా తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేయబోనని తాను ఈ ఏడాది మార్చి2న ప్రకటించిన విషయాన్ని లేఖలో పొందుపర్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో మాట్లాడిన తర్వాత ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. హజారీబాగ్ అభ్యర్థిగా పార్టీ మనీష్ జైస్వాల్‌ను ప్రకటించిందని, మార్చి8న ఆయనకు తాను అభినందనలు తెలిపడం ద్వారా ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపానన్నారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ భావించి ఉంటే తనను సంప్రదించి ఉండేవారని.. జార్ఖండ్‌కు చెందిన పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే లేదా పార్టీ ముఖ్య నాయకులు ఎవరూ తనను సంప్రదించలేదని సిన్హా లేఖలో తెలిపారు. పార్టీ బహిరంగ సభలు లేదా సంస్థాగత సమావేశాలకు తనను పిలవలేదన్నారు. లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం ఇచ్చిన తర్వాత వ్యక్తిగత పనుల కారణంగా మే10వ తేదీన విదేశాలకు వెళ్లానని జయంత్ సిన్హా స్పష్టం చేశారు. పార్టీ తనను ఎలాంటి కార్యక్రమాలకు పిలవకపోవడంతో తన అవసరం లేదనిపించిందన్నారు. విదేశాలకు వెళ్లే ముందు తాను పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. తాను ఓటు వేయలేదని ఆరోపించడం సరికాదన్నారు. పార్టీలో తన బాధ్యతలను ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించానని.. అలాగే తన పనితీరుకు ఎన్నోసార్లు ప్రశంసలు లభించిన విషయాన్ని లేఖలో సిన్హా గుర్తుచేశారు. తనకు పార్టీ అందించిన షోకాజ్ నోటీసుపై మీడియాలో ప్రచారం కావడం నిరాశపర్చిందన్నారు.



## మా సమస్యలు
# పట్టించుకోండి మహాప్రభో

### మురికి గుంతలో కూర్చొని మహిళా వినూత్న నిరసన

**హైదరాబాద్, ప్రజానావ:** తాను ప్రయాణించే రోడ్డు దుస్థితి బాలేదని నడి రోడ్డుపై ఓ మురికి గుంతలో కూర్చొని ఓ మహిళా వినూత్నంగా ఒంటరి పోరాటం చేస్తుంది. హైదరాబాద్ నాగోల్లోని ఆనంద్ నగర్ రోడ్డు పాడైపోయినా ఎవ్వరు పట్టించుకోవట్లేదని ఓ మహిళ రోడ్డు మీద ఉన్న నీటి కుంటలో దిగి నిరసన వ్యక్తం చేసింది. దీనికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడి యాలో చక్కర్లు కొడుతు న్నాయి. ఆమె చేపట్టిన వినూత్న నిరసనకు నెటిజన్లు అభినందిస్తున్నారు. ప్రజలు చేయా ల్సింది ఇలాంటి నిరసనలేనని.. లీడర్స్ కోసం కొట్టుకోవడం కాదని నెటిజన్లు అభిప్రాయ పడ్డారు. అయితే లాస్ట్ ఐదేళ్ల నుంచి నాగోల్లోని ఆనంద్ నగర్ రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని మరో నెటిజన్ కామెంట్ చేశారు. పౌరుల నుంచి పన్నులు వసూలు చేసిన తర్వా త కూడా ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకు? అని నెటిజన్లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో వర్షం పడితే రోడ్లన్ని దుమ్ము,గుంతల మయంగా మారుతు న్నాయి. దీంతో రోడ్లపై రాకపోకలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.



రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పీ. విజయా రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. – ఖైరతాబాద్, ప్రజానావ



గురు పౌర్ణమి సందర్భంగా ఫిలింనగర్ లోని భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేసిన ఫిలింనగర్ సగర ఉప్పర సంఘం నాయకులు ఎస్పీ శ్రీను సాగర్, ఎస్.మధుసాగర్, జీ. నగేష్, సాగర్, ఆవుల రాజన్న సాగర్, జీ. వెంకటేశ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.
– ఖైరతాబాద్, ప్రజానావ

## యువత చదువుతో పాటు
# అన్ని రంగాల్లో రాణించాలి

- క్రీడలతో ఆత్మవిశ్వాసం, స్వీయ క్రమశిక్షణ
- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లావ్యాప్తంగా ప్రారంభమైన దోస్తీ మీట్ - 2024 పోటీలు



**సిరిసిల్ల, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గురువారం రోజున సిరిసిల్ల, తంగాలపల్లి ,ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన దోస్తీ మీట్ – 2024 కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలకు ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అదే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు, మాదకద్రవ్యాల వలన కలిగే అనార్థాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ – 2024 లో భాగంగా ఈక్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రీడల్లో మండల స్థాయిలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాయని పేర్కొన్నారు. యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తి ని నిజ జీవితం లో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరకంగా, ఆరోగ్యం గా దృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలన్నారు. క్రీడ ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐలు రఘుపతి, సదన్ కుమార్, శ్రీనివాస్, ఎస్ఐ సుధాకర్, రమాకాంత్ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులున్నారు.



## ఈదురు గాలులకు
# విరిగిపడిన కరెంటు స్తంభం

### తప్పిన పెను ప్రమాదం


**వేములవాడ, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం కొండన్నపేట (ఎదురుగట్ల) గ్రామంలో బుధవారం అర్ధరాత్రి వీచిన ఈదురుగాలులకు కరెంట్ స్తంభం నివాసాల మధ్యే విరిగిపడింది. అర్ధరాత్రి కావడంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. విషయం తెలుకున్న లైన్‌మన్ గురువారం ఉదయం వచ్చి కరెంటు తొలగించారు. అర్ధరాత్రి స్తంభం విరిగిపడితే లైన్‌మన్ ఆలస్యంగా ఉదయం రావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ ఏదైనా అనుకొని ప్రమాదం సంభవిస్తే ఏంటని నిలదీశారు. బుధవారం సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ఈదురుగాలులతో వర్షం కురవడంతో పలు గ్రామాల్లో చెట్లు, స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.



## రాజన్న ఆలయ ఇన్‌చార్జి ఈవోగా రామకృష్ణ

**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇన్‌చార్జి ఈవోగా రామకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రస్తుత ఈవో డీ.కృష్ణ ప్రసాద్ అనారోగ్య కారణాల రీత్య 15 రోజులు సెలవులో ఉన్నారు. దీంతో హైదరాబాద్ దేవాదాయ శాఖలో పనిచేస్తున్న ఆర్‌జేసీ (రీజినల్ జాయింట్ కమిషనర్) క్యాడర్ కు చెందిన రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు.

## చిన్నారులను హోల్‌సేల్‌గా
# అమ్మేస్తున్న మహిళా ఆర్ఎంపీ



**హైదరాబాద్, ప్రజానావ:** ముక్కుపచ్చలారని చిన్నా రిని అమ్మకానికి పెట్టిన ఘటన హైదరాబాద్ లోని మేడిపల్లిలో చోటు చేసుకుంది. అయితే పోలీసులు ఆ చిన్నారిని కాపాడి శిశువిహార్‌కు అప్పగించారు. పీర్జాదిగూడ పరిధిలోని రామ కృష్ణనగర్‌లో శోభారాణి మహిళ ఆర్ఎంపీగా పనిచేస్తుంది. పిల్లలు అవసరమైన వారికి రూ.4 లక్షలకు చిన్నారిని ఇస్తానని హామీ ఇచ్చింది. ఈ ఆఫర్‌ను అందుకోవడానికి ఓ పార్టీ వచ్చి పదివేలు అడ్వాన్స్ కూడా ఇచ్చింది. పేమెంట్ మొత్తం ఇచ్చి చిన్నారిని తీసుకొని వెళ్లడానికి ఆ పార్టీ బుధవారం వచ్చింది. ఆ టైంలో పోలీసు లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శోభారాణి తో పాటు.. ఆమెకు సహకరించిన మరో ఇద్దరు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. చిన్నారిని శిశువిహార్ అధికారులకు అప్ప గించారు. గత కొంతకాలంగా చిన్నారులను విక్రయిస్తూ శోభారాణి సొమ్ము చేసుకుంటుంది. దీనిపై పక్కా సమాచారం ఉన్న ఎన్జీవో ప్రతినిధు లు ఆమెపై నిఘా పెట్టి పిల్లలు కావాలని ఆమెను నమ్మించి స్టింగ్ ఆపరేషన్ చేశారు. ఎన్జీవో ప్రతినిధులే డబ్బు ఇచ్చి చిన్నారిని తీసుకుంటున్న సమయంలో పోలీసులు ఎంటర్ అయ్యి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అయితే.. శోభారాణి ఎప్పటి నుంచి పిల్లలను అమ్ముతుంది? ఎంతమంది పిల్లలను విక్రయించింది? అసలు పిల్లలను ఎక్కడ నుంచి తీసుకొ ని వస్తుంది అనేదానిపై పోలీసులు ఆరా తీస్తు న్నారు. బుధవారం విక్రయానికి పెట్టిన చిన్నారి తల్లిదండ్రులు ఎవరు..? అదేది తేలాల్సి ఉంది. ప్రస్తుతం శోభారాణితో పాటు ఆమెకు సహకరిం చిన షేక్ సలీంపాషా, చింత స్వప్న పోలీసుల అదుపులో ఉన్నారు.



## కేజ్రీవాల్.. ఎంపీ స్వాతి మలివాల్‌కు
# మద్దతు ఇవ్వాలి : నిర్భయ తల్లి

**ఢిల్లీ :** ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్‌గా మలివాల్ మహిళ ల హక్కుల కోసం పోరాడారు.. అలాంటి ఆమెకు ఢిల్లీ ముఖ్యమం త్రి అరవింద్ కేజ్రీవాల్ మద్దతు ఇవ్వాలని కేజ్రీవాల్‌కు నిర్భయ తల్లి ఆశాదేవి విజ్ఞప్తి చేశారు. ఆప్ ఎంపీ స్వాతి మలివాల్‌కు మద్దతు గా 2012 ఢిల్లీ గ్యాంగ్ రేప్ బాధితురాలు,ఆశాదేవి స్పందిం చారు. ప్రముఖ మీడియాతో మాట్లాడిన ఆమె నిర్భయ కేసులో ప్రజల ఆగ్రహం, ఆగ్రహాన్ని తట్టి లేపుతూ ఢిల్లీలో ఆప్ అధికారం లోకి వచ్చింది. అలాంటి పార్టీలోని ఎంపీ స్వాతి మలివాల్ సురక్షితం గా లేకుంటే, సాధారణ మహిళ ఆప్ నుంచి ఏమి ఆశిస్తుంది, కాబ ట్టి కేజ్రీవాల్ తన ఎంపీకి మద్దతు ఇవ్వాలి. మహిళల సంక్షేమం కోసం స్వాతి 8 సంవత్సరాలుగా కేజ్రీవాల్‌తో అనుబంధం కలిగి ఉన్నారు. ఆమె వల్ల చాలా మంది మహిళలు సహాయం పొందారు. ఇది నాకు వ్యక్తిగతంగా తెలుసు. సీఎం చర్యలు తీసుకుని స్వాతి మలివాల్‌కు న్యాయం చేయాలని ఆమె పేర్కొన్నారు. కేజ్రీవాల్ తనను తాను ఢిల్లీ ప్రజల సోదరుడు, కొడుకు అని అంటారు, దానిని దృష్టిలో ఉంచుకుని, ఆయన మాట్లాడాలి. స్వాతి మాలివాల్‌పై దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆశాదేవి అన్నారు. నిర్భయ తల్లి ఆశాదేవి మద్దతుకు స్పందించిన స్వాతి మాలివాల్, ఆమె సపోర్ట్‌కు ధన్యవాదాలు తెలిపారు. నిర్భయ తల్లి దేశంలో న్యాయం కోసం సుదీర్ఘ పోరాటం చేసింది. పిల్లలపై అత్యాచారం చేసిన వారిని శిక్షించాలని నేను నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు కూడా ఆమె నాకు మద్దతు ఇచ్చింది. ఈ రోజు, ఆమె నాకు మద్దతుగా నిలిచింది. ఇది నా హృదయాన్ని హత్తుకుందని స్వాతి మాలివాల్ అన్నారు.

# మెక్సికో ఎన్నికల ప్రచారంలో 9 మంది మృతి

**మెక్సికో:** మెక్సికోలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఓ స్టేజీ కుప్పకూలి 9 మంది మృతి చెందగా.. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. శాన్ పెడ్రో గార్జా గార్షియా పట్టణంలో సిటిజన్స్ మూవ్‌మెంట్ పార్టీ సభ్యులు బహిరం గ సభ కోసం స్టేజీ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఆ ప్రాంతంలో భారీగా ఈదురు గాలులు రావడంతో స్టేజీ ఒక్క సారిగా కూలిపోయింది. అక్కడ ఏర్పాటు చేసిన లైట్లన్నీ కింద ఉన్న వారిపై పడిపోయాయి. దీంతో భయ బ్రాంతులకు గురైన ప్రజలు ఒక్కసారిగా పరుగులు తీయ డంతో తొక్కిలాట జరిగి 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. దీంతో అప్రమ త్తమైన పోలీసులు సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనను న్యూవో లియోన్ గవర్నర్ శామ్యూల్ గార్సియా ధ్రువీకరించారు. ప్రమాదం పై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. తుపాను కారణం గా ప్రజలు బయటకు వెళ్లొద్దని సూచించారు. అయితే సభా వేదికపై ఉన్న సిటిజెన్స్ మూవ్ మెంట్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జార్జ్ అల్వారెజ్ మేనెజ్ సురక్షితంగా బయటప డ్డారు. ఈ ఘటన తర్వాత అన్ని ప్రచార కార్యకలాపాలను నిలిపివేస్తున్నానని, పరిస్థితిని పర్యవేక్షించడానికి రాష్ట్రంలోనే ఉంటానని అల్వారెజ్ చెప్పారు.



## చటాన్‌పల్లి బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సహకారం

### మంత్రి కోమటిరెడ్డికి ఎమ్మెల్యే శంకర్ జన్మదిన శుభాకాంక్షలు

**షాద్‌నగర్, ప్రజానావ:** నియోజకవర్గం లోని చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు తన పూర్తి సహాయసాహకారాలు అందిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మంత్రితో చర్చించినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లు, భవనాలు, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయాల్లో మంత్రి తన పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానన్నట్లు చెప్పారు. నియోజవర్గ అభివృద్ధికి తాను నిరంతర కృషి చేస్తానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.



## యాదాద్రి టెంపుల్‌లో 'ఆన్‌లైన్'

- ఆలయ వెబ్‌పోర్టల్ ద్వారా బుకింగ్
- దర్శనం, పూజలకు గంట ముందు బుకింగ్
- భక్తులకు డ్రెస్ కోడ్‌నూ అమల్లోకి తెచ్చిన ఈవో

**యాదాద్రిభువనగిరి, ప్రజానావ:** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి టెంపుల్‌లో ఆన్‌లైన్ బుకింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. భక్తులు దేవస్థాన వెబ్ పోర్టల్ ద్వారా మే 23 నుంచి ఆన్‌లైన్ బుకింగ్ చేసుకునే వెసులుబాటు ప్రారంభించారు. ఇక నుంచి భక్తులు ఎవరైనా yadadritemple.telangana.gov.in websiteలో ఒక గంట ముందు దర్శనానికి లేదా పూజా కార్యక్రమాలకు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి టెంపుల్ ఈవోగా భాస్కరరావు చార్జ్ తీసుకున్న తర్వాత భారీ మార్పులు చేస్తున్నారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవలే యాదగిరిగుట్ట దేవస్థానంలో జరిగే ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులకు సంప్రదాయ దుస్తులు తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం జూన్ 1 నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. బ్రేక్ దర్శనాలు, నిత్యకల్యాణం, జోడు సేవలు, అభిషేకాలు, వ్రతాల్లో పాల్గొనే దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు సైతం సంప్రదాయ దుస్తుల్లోనే రావాలని సూచించారు. మగవారు తెల్లటి దుస్తులు, మహిళలు చున్నీతో కూడిన పంజాబీ డ్రెస్‌గానీ, చీరగానీ, లంగా వోణిగానీ ధరించాలని చెప్పారు. విషయం తెలియకుండా వచ్చే వారి కోసం స్టాల్స్ కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. అయితే ఈ డ్రెస్ కోడ్ క్యూలైన్‌లో స్వామి వారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు వర్తించదన్నారు.

## ఈవీఎం ధ్వంసం చేసిన ఎమ్మెల్యేను వదిలిపెట్టం

### సీఈవో ఎంకే మీనా



**విజయవాడ, ప్రజానావ:** మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసానికి పాల్పడిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టమని సీఈవో ఎంకే మీనా స్పష్టం చేశారు. ఈ ఘటనలో సరైన సమాచారం ఇవ్వనందుకు విధుల్లో ఉన్న పీవో, ఏపీవోలను సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసేందుకు ఎస్పీ, డీఎస్పీలతో ఎనిమిది పోలీసు బృందాలు పనిచేస్తున్నాయన్నారు. మాచర్ల నియోజకవర్గంలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించేందుకు టీడీపీ నేతలు వెళ్లటం ఇప్పుడు మంచిది కాదన్నారు. ఇప్పుడిప్పుడే పరిస్థితులు అదుపులోకి వస్తున్నాయన్నాయని తెలిపారు. బయటి నుంచి నేతలెవరూ పరామర్శకు వెళ్లొద్దని సూచించారు. ఎవరినీ ఆ గ్రామాలకు వెళ్లనీయొద్దని సూచనలు జారీ చేశామని చెప్పారు. పాల్వాయి గేట్ పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేసిన దృశ్యాలు ఎన్నికల కమిషన్ నుంచి బయటకు వెళ్లలేదని తెలిపారు. దర్యాప్తు సమయంలో ఎక్కడో ఎవరి చేతి నుంచో బయటకు వచ్చాయని తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుంచి స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించేందుకు రాష్ట్రంలో పర్యటిస్తామని సీఈవో ఎంకే మీనా వెల్లడించారు.

## ప్రజ్వల్ తీరుపై మాజీ ప్రధాని దేవెగౌడ ఆగ్రహం



**బెంగళూరు :** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై మాజీ ప్రధాని దేవెగౌడ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పోలీసు లకు లొంగిపోవాలని హెచ్చరికలు చేశారు. విదేశాల నుంచి వచ్చి తక్షణమే విచారణ ఎదుర్కోవాలని సూచించారు. కాగా, ఇదే విషయమై ఇప్పటికే ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి సైతం ప్రజ్వల్‌ను రిక్వెస్ట్ చేశారు. మరోవైపు ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దౌత్యపరమైన పాస్‌పోర్ట్ రద్దుకు సంబంధించి కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రజల్వ్ రేవణ్ణ పాస్‌పోర్ట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి లేఖ రాసిన విషయం తెలిసిందే. పాస్‌పోర్టు రద్దుతో పాటు ప్రజల్వ్ రేవణ్ణను భారత్‌కు తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిద్ధరామయ్య తన లేఖలో కోరారు.

# రేవంత్ రెడ్డికి రైతుల కంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయి

- ఇందిరమ్మ రాజ్యంలో రుణమాఫీ లేదు.. బోనస్ లేదు
- దొడ్డు వడ్ల రైతులను మోసం చేస్తూ ఊరుకోం
- గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ రైతులను మోసం చేస్తోంది
- ఐకేపీ కేంద్రాల సందర్శన అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్



**భువనగిరి, ప్రజానావ:** సీఎం రేవంత్‌రెడ్డికి రైతులకంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన బీబీనగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో రుణమాఫీ లేదు.. వడ్లకు బోనస్ లేదు అని చురకలు అంటించారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రైతులను బీఆర్ఎస్ మోసం చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరి అని రైతులను ఇబ్బందులకు గురిచేశారని... ఇప్పుడు, దొడ్డు వడ్లు సాగు చేస్తే బోనస్ ఇవ్వబోమని రేవంత్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా? అని కిషన్ రెడ్డి నిలదీశారు. రైతులకు రుణమాఫీ లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో రైతులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రతి గింజను కొనేందుకు సిద్ధంగా ఉందన్నారు. రైతుల్లో వ్యతిరేకత మూటగట్టుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వానికి పదేళ్లు పడితే... కాంగ్రెస్ ప్రభుత్వానికి 5 నెలలే పట్టిందన్నారు. దొడ్డు రకం వడ్లు వేసిన రైతులకు అన్యాయం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని కిషన్ రెడ్డి హెచ్చరించారు.


## పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

### ఈటల రాజేందర్




**చింతపల్లి, ప్రజానావ:** మండల కేంద్రంలో కొలువైన శ్రీ శిరిడీ సాయిసన్నిధిలో బీజేపీ జాతీయ నాయకులు, మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వెంకటేష్ నేత పలువురు నాయకులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు వారిని శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఈ నెల 27'వ తేదీన జరగబోయే ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులని ఆయన కోరారు. ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే చట్టసభల్లో నిరుద్యోగుల పక్షాన గళం విప్పి ఉద్యోగాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల కోఆర్డినేటర్లు చేనమోని రాములు, గోపిడి అనిల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎగిరి శెట్టి అనిత, మండల ప్రధాన కార్యదర్శి, మండల కోఆర్డినేటర్లు బొడ్డు మహేష్ గౌడ్, కుకుడపు రామకృష్ణ, ధరణీపతి రమణారావు, గుర్రం వెంకటరమణ, గొడుగు శ్రీనివాస్, ఏర్పుల యాదగిరి, సముద్రాల నగేష్, సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, వెన్నమ్ శేఖర్, సందుపట్ల రాజేశ్ సాగర్, గజ్జె అభినవ్, కుందేళ్ళ చెన్నయ్య, గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో బీఆర్ఎస్ నేత దారుణ హత్య



**వనపర్తి , ప్రజానావ:** వనపర్తి జిల్లాలో ఓ బీఆర్ఎస్ నేత దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని దుండగులు కిరాతకంగా నరికి చంపేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి (45) బుధవారం రాత్రి ఆరుబయట నిద్రించాడు. అయితే గురువారం తెల్లవారుజామున కుటుంబసభ్యులు చూసేసరికి దారుణ హత్యకు గురైనట్లు గుర్తించారు. గుర్తుతెలియని దుండగులు శ్రీధర్ రెడ్డిని అతికిరాతకంగా నరికి చంపారు. మృతుడు శ్రీధర్‌రెడ్డి కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డికి ప్రధాన అనుచరుడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై తాజాగా మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. శ్రీధర్ రెడ్డి హత్యకు గురైనట్లు విషయం తెలుసుకుని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతోనే శ్రీధర్ రెడ్డిని హత్య చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలల్లోనే దాడులు పెరిగాయన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి స్పందిస్తూ.. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయన్నారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### శ్రీధర్‌రెడ్డిది ముమ్మాటికీ రాజకీయ హత్యనే : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**వనపర్తి :** శ్రీధర్ రెడ్డిది ముమ్మాటికీ రాజకీయ హత్యనే అని, దీనికి నైతిక బాధ్యత వహించి హోంమంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీఆ ర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నాయకుడి హత్యపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో బీఆర్ఎస్ నాయకులపై పట్టపగలే దాడులు జరుగుతు న్నాయి. వాళ్ల ప్రాణాలకు పెను ప్రమాదం పొంచి ఉందని డీజీపీకి మేము ఫిర్యాదు చేసిన పది రోజుల్లోనే వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, మృధు స్వభావి, శ్రీధర్ రెడ్డి చాలా దారుణం గా హత్యకు గురయ్యారని తెలియజేశారు. ఇది ముమ్మాటికి రాజకీయ హత్యనే అని, తెలంగాణలో ప్రతిపక్షమే ఉండకూడదని పక్కా ప్లాను ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం హత్యల సంస్కృతికి తెరలేపిందని, ఇది ప్రజా పాలన కాదు ప్రతీకార పాలన అని మండిపడ్డారు. మంత్రి అండదండ లతో యథేచ్ఛగా జరుగుతున్న దాడుల్లో అధికార పార్టీ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిని పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ప్రయోగించి జైల్లో పెట్టకపోవడం వల్లనే ఇలాంటి వరుస హత్యలు జరుగుతున్నాయని అన్నారు. నిందితులతో కుమ్మక్కైతున్న కొందరు స్థానిక పోలీసు అధికారులను, ఎంతటి వారైనా సరే, వారిపై డిపార్ట్మెంటల్ ఎంక్వైరీ చేసి తప్పకుండా శిక్షించాలి. బదిలీ చేయాలి అని పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొల్లాపూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట నియోజవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాల్లో వెంటనే కేంద్ర బలగాలు /స్పెషల్ పోలీసు బలగాలతో పికెట్లను ఏర్పాటు చేయాలని, ప్రాణాలకు ముప్పున్న బీఆర్ఎస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు వెంటనే రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అడుగంటిన శాంతిభద్రతలకు నైతిక బాధ్యత వహిస్తూ.. ముఖ్యమంత్రి- హోంమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గూండాలారా, మీ వరుస దాడులకు బెదరం అదరం. మీ మాఫియాలను రాజ్యాంగబద్ధంగా కుప్పకూల్చే దాకా నిద్రపోం ఖబర్దార్! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

### ఇద్దరు బాలికలు మృతి



**కర్నూలు, ప్రజానావ:** కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు బాలికలు అక్కడికక్కడే మృతి చెందారు. హర్యానాకు చెందిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. బస్సు హైదరాబాద్ నుంచి బళ్లారికి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 20 మందికి పైగా ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డ్రైవర్ నిద్ర మత్తులో బస్సు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.




## వరంగల్ జిల్లా కలెక్టర్ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

### మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దు : కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్, ప్రజానావ:** వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించి తద్వారా పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మీటింగ్ లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ o94776414 080 శ్రీలంక నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సైబర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. ఇప్పటికే పలువురికి మేసేజ్‌లు పంపించారు. ఈ విషయం కలెక్టర్ ప్రావీణ్య దృష్టికి రావడంతో తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేంటనే తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ ప్రావీణ్య ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ నేరస్తుల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.




## పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

### యలమల గోపీచంద్

**దేవరకొండ, ప్రజానావ:** దేవరకొండ పట్టణంలో నూతనంగా ప్రారంభమైన డీఆర్ఎస్ ప్రైవేట్ పాఠశాల విద్యా చట్టానికి విరుద్ధంగా సమ్మర్ స్పెషల్ క్లాసులు నడిపిస్తుండగా ఏబీవీపీ నాయకులు ఆ పాఠశాల వద్దకు వెళ్లి సమ్మర్ క్యాంపులు నిలిపివేయాలి అంటూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో యలమల గోపీచంద్ పాల్గొని మాట్లాడుతూ.. దేవరకొండ పట్టణ మరియు పరిసరాల ప్రాంతాల్లో రాష్ట్ర విద్యాశాఖ నియమాలకు విరుద్ధంగా ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాల నడిపించకూడదు. అయినా కొన్ని పాఠశాల లు విద్యా చట్టాన్ని తుంగలో తొక్కి సమ్మర్ క్లాసులు నిర్వహిస్తున్నారు. దీనిని ఏబీవీపీ చూస్తూ ఊరుకోదు అంటూ ప్రవేట్ పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు. వెంటనే పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో నగర సోషల్ మీడియా ఇంన్చార్జ్ యలమల హేమ సుందర్, ఈశ్వర్, యశ్వంత్, మధు, కాసుల సాయి నందన్, పవన్, సైదులు, అయ్యప్ప పాల్గొన్నారు.

# బుజ్జితో ప్రయాణం ఎంతో ఆసక్తికరం

## అమితాబ్, కమల్ సర్‌లతో నటించడం అదృష్టం : ప్రభాస్



బుజ్జితో కలిసి భైరవ చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరం. ఈ పాత్రలతో మూడేళ్ళ ప్రయాణం చేశా' అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దిశా పటానీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. జూన్ 27న సినిమాని విడుదల చేస్తున్నారు. పురాణాలతో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ చిత్రమిది. ఇందులో భైరవ అనే పాత్రలో కనిపిస్తారు ప్రభాస్. బుజ్జి అనే పేరుతో కూడిన వాహనం కూడా కథలో కీలకం. బుజ్జి, భైరవ పాత్రల్ని పరిచయం చేస్తూ బుధవారం రాత్రి రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ వేడుకని నిర్వహించారు. బుజ్జి వాహనాన్ని నడుపుకుంటూ వేదిక మధ్యలోకి వచ్చి అభిమానుల్ని అలరించారు ప్రభాస్. ఇదే వేడుకలో 'బుజ్జి - భైరవ' టీజర్‌నీ ప్రదర్శించారు. 'ఇంక తిరిగి వెళ్లేదే లేదు...' అంటూ ప్రభాస్ చేసిన సందడి టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. అనంతరం వేడుకలో ప్రభాస్ మాట్లాడుతూ 'అమితాబ్... కమల్ హాసన్ నటనని చూసి భారతదేశం స్ఫూర్తి పొందింది. అలాంటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. అమితాబ్ బచ్చన్‌లాంటి నటుడు మన దేశంలో ఉన్నందుకు గర్వపడుతున్నా. ఆయన స్ఫూర్తితోనే వచ్చాం మేమంతా. నా చిన్నప్పుడు కమల్‌హాసన్ సర్ నటించిన 'సాగరసంగమం' చూసి అలాంటి దుస్తులు కావాలని మా అమ్మని అడిగి తెప్పించుకున్నా. ఇందులో ఉన్న మరో అందమైన స్టార్ దీపికా పదుకొణె. ఆమెతో కలిసి పనిచేయడం మంచి అనుభవం. దిశా పటానీని హాట్ స్టార్ అంటుంటారు మా నిర్మాత స్వప్నదత్. నిర్మాత అశ్వనీదత్ ఈ వయసులోనూ శ్రమించే విధానం చూసి ఎంతో నేర్చుకోవాలనిపిస్తుంది. ఇంత ఖరీదైన సినిమా తీస్తూ కూడా, ఇంకా ఏం చేద్దాం అని అడుగుతుంటారు. ఇంత భారీ సినిమాలు తీస్తూ, ఇన్నేళ్లు పరిశ్రమలో ఉన్నది ఆయనొక్కరేనేమో. తన రెండో సినిమానే ఎన్టీఆర్‌తో చేశారంటే ఆయన స్థాయి ఏమిటో అర్థమవుతుంది. అంతే ధైర్యం, తపనతో పనిచేస్తుంటారు ఆయన కుమార్తెలు స్వప్న, ప్రియాంక. వాళ్లకీ, బుజ్జిని పరిచయం చేస్తున్న దర్శకుడు నాగ్ అశ్విన్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం నేనూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అన్నారు. దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'పేరు చిన్నదే కానీ, సినిమాలో బుజ్జి మామూలుగా ఉండదు. సినిమా తీయడమే కష్టం, ఈ సినిమా కోసం ఇంజినీరింగ్ కూడా చేయాల్సి వచ్చింది. భవిష్యత్తు కారు నేపథ్యంలో సినిమా అన్నప్పుడు డిజైన్ గురించి తర్జన భర్జన పడ్డాం. మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాకు ట్వీట్ చేశాక, ఆయన తన బృందాన్ని మాకు పరిచయం చేశారు. వాళ్లంతా చాలా సహకారం అందించారన్నారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'ఇది విడుదల తర్వాత చాలా పెద్ద సినిమా అవుతుంది అన్నారు.




# కాజల్ సత్యభామ సినిమా జూన్ 7కు వాయిదా

మే 31న సుమారు అరడజనుకు పైగా సినిమాలు విడుదలవుతాయయనుకుంటున్న సమయంలో అందులో ఒక్కో సినిమా వాయిదా పడుతూ వస్తోంది. సుధీర్ బాబు నటించిన 'హరోం హర' మే 31న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు ఆ సినిమా జూన్ 14న విడుదలవుతుంది. ఇప్పుడు ఇంకో సినిమా కూడా విడుదల వాయిదా వేశారు. కాజల్ అగర్వాల్ పోలీసు పాత్రలో నటించిన 'సత్యభామ' సినిమా కూడా విడుదల వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ జూన్ 7 అని అధికారికంగా ప్రకటించారు. మే 31న ఎక్కువ సినిమాలు విడుదలకి ఉండటంతో, అందరితోపాటుగా ఎందుకు పోటీ అని జూన్ 7 కి ఈ 'సత్యభామ' ని వాయిదా వేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ సినిమా ప్రీ విడుదల వేడుక మాత్రం యధావిధిగా జరుగుతుందని చెపుతున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రత్యేక అతిధిగా వచ్చి ఈ సినిమా ప్రీ విడుదల వేడుకలో పాల్గొంటారని చెప్పారు. 'భగవంత్ కేసరి' సినిమా విజయం తరువాత కాజల్ అగర్వాల్ చేస్తున్న సినిమా ఈ 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకుడు, నవీన్ చంద్ర ఒక ముఖ్యమైన పాత్రలో కనపడనున్నాడని తెలుస్తోంది. కాజల్ అగర్వాల్ ఇందులో ఒక పవర్ ఫుల్ పోలీసు పాత్రలో నటించింది. ఈ చిత్ర ప్రచారాలు విరివిగానే చేస్తున్నారు, కాజల్ ఈ సినిమాని తన వ్యక్తిగతంగా తీసుకొని మరీ ప్రచారాలు చేస్తున్నట్టుగా వినికిడి. 'మేజర్' లాంటి అద్భుతమైన సినిమాకి దర్శకత్వం వహించిన, శశికిరణ్ తిక్క ఈ సినిమాకి సమర్పకుడు, అలాగే కథనం కూడా అందిస్తున్నారు.



# బేబీజాన్‌లో కేక పుట్టించిన కీర్తి సురేశ్

మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీజాన్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం.

# లవ్‌మీ సినిమాతో వస్తున్న వైష్ణవి చైతన్య

ఈమధ్య కాలంలో ఒక తెలుగమ్మాయికి మంచి పేరు వచ్చిందంటే ఆ అమ్మాయి ఒక్క వైష్ణవి చైతన్య అనే చెప్పాలి. 'అల వైకుంఠపురంలో' అల్లు అర్జున్‌కి చెల్లెలుగా నటించి 'వాళ్ళు నా చున్నీ ఎత్తుకెళ్లి పోయారురా' అంటూ అల్లు అర్జున్ తో అన్న ఆ సన్నివేశం అందరికీ గుర్తుంది. అదే వైష్ణవి చైతన్య గురించి అదే అల్లు అర్జున్ 'బేబీ' సినిమా విజయోత్సవ సభలో ఎంత గొప్పగా చెప్పారో కూడా అందరికీ తెలిసిన విషయమే. వైష్ణవి చైతన్య 'బేబీ' సినిమాతో తెలుగు పరిశ్రమలో ఒక ప్రకంపనలు సృష్టించింది. ఎక్కడినుండో వచ్చి తెలుగురాని కథానాయికలు ఏలుతున్న ఈ సమయంలో అవకాశం ఇస్తే తెలుగు అమ్మాయి ఎంత చక్కటి ప్రతిభను కనబరుస్తుందో చేసి చూపించింది వైష్ణవి. 'బేబీ' సినిమాతో విమర్శకుల ప్రశంసలే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో యువతని కూడా ఇట్టే ఆకర్షించిన నటి వైష్ణవి చైతన్య. ఇప్పుడు 'లవ్ మీ' సినిమాకి ప్రత్యేక ఆకర్షణ వైష్ణవి చైతన్య అని మాత్రమే చెప్పాలి అని అంటున్నారు.'మే 25న విడుదలవబోతున్న 'లవ్ మీ' సినిమాలో అందరి దృష్టి ఇప్పుడు వైష్ణవిపైనే ఉన్నాయని తెలుస్తోంది. ఎంఎం కీరవాణి ఈ సినిమాకి సంగీతం సమకూరిస్తే, వైష్ణవి పాట పాడటం ఇంకొక ఆసక్తికరమైన విషయం. ఈ సినిమాకి దర్శకుడు అరుణ్ భీమవరపు, ఛాయాగ్రహణం దేశంలో అత్యంత ప్రతిభావంతుడైన పీసీ శ్రీరామ్. ఇంతమంది పెద్ద పెద్ద సాంకేతిక నిపుణలతో పనిచేసే అవకాశం తన కెరీర్ ఆరంభంలోనే వైష్ణవికి రావటం నిజంగా ఆమె ప్రతిభకి తార్కాణం. ఆశిష్ రెడ్డి ఈ సినిమాలో కథానాయకుడు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.







# దేవర ఫియర్ సాంగ్‌కు 50 మిలియన్లకు పైగా వ్యూస్

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ దేవర చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో వస్తోన్న ఈ మూవీ రెండు భాగాలుగా విడుదల కానుండగా.. దేవర పార్టు 1 అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా దేవర నుంచి ఇటీవలే ఫియర్ సాంగ్ ను లాంఛ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట నెట్టింట గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఫియర్ సాంగ్ యూట్యూబ్‌లో ఇప్పటిరకు 50 మిలియన్లకుపైగా వ్యూస్‌తో టాప్ వన్ ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న దేవర గ్లింప్స్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ భామకు దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్. దేవర పార్టు 1 డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ప్లిక్స్ దక్కించుకుంది. కాగా మేకర్స్ చాలా రోజుల క్రితం లాంఛ్ చేసిన దేవర ఒరిజినల్ సౌండ్ ట్రాక్ స్టన్నింగ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సెగలు పుట్టిస్తోంది. దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, ÷న్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీ రోల్స్ పోషిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి దారుణహత్య

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి



**వనపర్తి, ప్రజానావ:** వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి (45) దారుణహత్యకు గురయ్యారు. కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో గత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తల నరికి చంపేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి (45) కుటుంబాన్ని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. తన అనుచరుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి భౌతికకాయాన్ని చూసి హర్షవర్ధన్ రెడ్డి కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ కక్ష్యతోనే శ్రీధర్‌రెడ్డిని హత్య చేశారని ఆయన ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల బీఆర్ఎస్ మద్దతుదారులపై వరుసగా దాడులు జరుగుతున్నాయని హర్షవర్ధన్‌రెడ్డి చెప్పారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో గత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తలనరికి చంపేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఉదయం కొల్లాపూర్‌కు బయలుదేరారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి హత్యకు గురైన నేపథ్యంలో వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించనున్నారు. కేటీఆర్ వెంట శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గువ్వల బాలరాజు, మన్నె క్రిశాంక్, పలువురు నేతలు ఉన్నారు.

# బోల్తాపడ్డ బస్సు.. ఇద్దరు చిన్నారుల మృతి

**కర్నూలు, ప్రజానావ:** కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి 40 మందికిపైగా ప్రయాణికులతో ఆదోనికి వెళ్తున్న బస్సు అర్ధరాత్రి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన లక్ష్మి(13), గోవర్ధని(8) ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులు కోడుమూరు, కర్నూలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బస్సు డ్రైవర్ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే క్రమంలో వేగంగా నడపడంతో కోడుమూరు-ప్యాలకుర్తి మధ్య ప్రమాదం జరిగింది.

# డ్రగ్స్ టెస్ట్‌లో దొరికిన నటి హేమ

- బ్లడ్ శాంపిల్స్‌లో డ్రగ్స్ నమూనాల గుర్తింపు
- నమూనాలా ఆధారంగా చర్య తీసుకునే ఛాన్స్



**బెంగళూరు, మే 23 :** బెంగుళూరు శివార్లలో జరిగిన రేవ్ పార్టీలో రోజు రోజుకీ కొన్ని సంచలన విషయాలు బయటపడుతున్నాయి. రేవ్ పార్టీలో పాల్గొన్న నటి హేమ బ్లడ్లోఓ డ్రగ్స్ నమూనాలు ఉన్నట్లు గుర్తించారు. రేవ్ పార్టీలో పాల్గొన్నా వారందరి రక్త నమూనాలు సేకరించిన బెంగుళూరు పోలీసులు పరీక్షకి పంపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అందులో టాలీవుడ్ నటి హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ ఉన్నట్లు నార్కొటిక్ టీమ్ పేర్కొంది. ఇప్పుడు ఈ విషయంతో రేవ్‌పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని హేమ చెప్పిన మాటలు అన్ని అబద్దాలే అని తేలిపోయింది. ఈ రేవ్ పార్టీ తరువాత హేమ తాను అక్కడ లేనట్టుగా చిత్రీకరించడానికి బిర్యానీ ఎలా చేస్తారు లాంటి మామూలు వీడియోలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చాలా ప్రయత్నాలు చేసింది. కానీ ఇప్పుడు ఆమె రక్త నమూనాలో మాదకద్రవ్యాలు తీసుకున్నట్టుగా రూఢీ కావటంతో ఇక ఆమె ఎన్ని చెప్పినా, ఆమె ఆ పార్టీలో వుంది, మాదకద్రవ్యాలు సేవించింది అనే విషయం స్పష్టం అయింది. 'సన్ సెట్ టు సన్ రైజ్ విక్టరీ' పేరుతో బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీ జీఆర్ ఫామ్ హౌస్‌లో గత ఆదివారం రేవ్‌పార్టీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ రేవ్‌పార్టీలో పాల్గొన్న 103 మంది రక్త నమూనాలను ఇటీవల బెంగళూరు నార్కొటిక్ టీమ్ సేకరించింది. 103 మందిలో మొత్తం 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. 59 మంది పురుషుల, 27 మంది మహిళల రక్త నమూనాలు పాజిటివ్ అని తేలింది. నటి హేమ కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. రక్త నమూనాలు పాజిటివ్‌గా తేలిన వారందరికీ సీసీబీ సమన్లు జారీ చేయనుంది. అదే రేవ్‌పార్టీ జరిగిన ఫామ్‌హౌస్‌లోనే నటి హేమ ఉందని, ఆమె వీడియో అక్కడే రికార్డ్ చేసిందని బెంగళూరు పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. తాను రేవ్‌పార్టీలో పాల్గొనలేదని, ఆ సమయంలో హైదరాబాద్‌లోనే ఉన్నానని హేమ అప్పట్లో ఓ వీడియో విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే రేవ్‌పార్టీకి తాను వెళ్లలేదంటూ రిలీజ్ చేసిన వీడియోలో ఆమె ఏ డ్రెస్‌తో ఉన్నారో, బెంగళూరు పోలీసులు విడుదల చేసి ఫొటోలోనూ అదే డ్రెస్‌లో ఉన్నారు. దాంతో హేమ చెప్పేది అబద్ధం అని అప్పుడే స్పష్టం అయింది. అయినా కూడా హేమ తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ మరో వీడియో వదిలారు. చివరకు బ్లడ్ శాంపిల్స్ పాజిటివ్‌గా రావడంతో ఆమె బండారం బయటపడింది. డ్రగ్స్ టెస్ట్‌లో హేమకి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. హేమతో పాటు డ్రగ్స్ టెస్ట్‌లో మొత్తం 86 మందికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు ప్రకటించారు. హేమను బాధితురాలుగా పరిగణించే అవకాశముంది.

# గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

## వైభవంగా స్వామివారికి రథోత్సవం



**తిరుపతి, ప్రజానావ:** శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమి దో రోజైన గురువారం ఉదయం ఆలయ అధి కారులు అంగరంగ వైభవంగా స్వామివారికి రథోత్సవం నిర్వహించారు. రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీ రోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపం వరకు సాగింది. ఈ ఉత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు గోవిందనామస్మరణతో రథాన్ని లాగారు. అలాగే 10గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనాన్ని నిర్వహించారు. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు ఈ నెల 15వ తేదీ సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. కాగా విశాఖ శారదపీఠం పీఠాధిపతి స్వరూపానంద స్వామి.. తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ సంవత్సరం చాలా అద్భుతాలు జరుతాయన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని స్వామి వారిని ప్రార్థించానని స్వరూపానంద స్వామి తెలిపారు.

# ఆర్థిక విధానాల్లో పారదర్శకత రావాలి

## మిశ్రమ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తే ప్రమాదం

## పేద, మధ్య తరగతికి గుదిబండగా టాక్స్ విధానం




**న్యూఢిల్లీ, మే 23 :** భారతదేశానిది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. ఇందుకు అనుగుణంగా మన ఆర్థిక విధానాలు రూపొందించుకోవాలి. ప్రజలను దొంగల్లాగా చూసే విధానాలు పోవాలి. పనిగట్టుకుని వారి ఇంట్లో తొంగిచూసి, వారు రూపాయి సంపాదించుకున్న కన్నేసి పట్టుకుపోయే విధానం మారాలి. వారు రూపాయి దాచుకున్నా అనుమానించే అడ్డమైన చర్యలు సరికాదు. నిజానికి ప్రజలు కడుపు కాల్చుకుని పొదుపు చేస్తుంటారు. రేపటి అవసరాలకు గాను పొదుపును అలవాటుగా మార్చుకున్నారు. ఇలా కూడబెట్టినదంతా సంపాదనకింద చూపాలంటే ఎలా సాధ్యమన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా బ్యాంకులను ప్రజలకు చేరువ చేయాలి. డబ్బులను ధైర్యంగా బ్యాంకుల్లో వేయగలగాలి. ఇబ్బడిముబ్బడిగా బ్యాంకులు వేస్తున్న వడ్డింపులు దారుణంగగా ఉన్నాయి. టిడిఎస్ విధానంలోనూ మార్పులు రావాలి. ఆర్థిక రంగ సంస్కరణలపై ఆలోచన చేయాలి. బ్యాంకుల్లో వేసిన ప్రతిపైసాకు లెక్క చెప్పడం సాధ్యం కాదు. ఇకపోతే పైసాపైసా పొదుపు చేసుకుని బీమా కట్టినా దానిపైనా జిఎస్టీ వడ్డింపులు దారుణం కాక మరోటి కాదు. ఆరోగ్య బీమాపై జిఎస్టీ ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలి. అతిగా డబ్బులు పోగయితే దానిగురించి అడగవచ్చు. ఆదాయం చూపమని కోరవచ్చు. కానీ 50 వేలకే లెక్కలు అడగడం వల్ల ప్రజలు బ్యాంకుల వైపు పోవడం లేదు. దాచుకోవాల్సిన డబ్బు విషయంలో ఓ విధానం అంటూ ఉండాలి. అది అక్రమమా సక్రమమా అన్నది గుర్తించకుండా డబ్బు కనిపిస్తే దానిపై పన్ను వేయడం, ఐటి దాడులు చేయడం వల్ల డబ్బులు దాచుకునేందుకు విదేశాలపై ఆధారపడుతున్నారు. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకుని రాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడ తాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది. ఆ క్రమంలోనే ఖర్చు వందలు, వేల కోట్ల రూపాయలకు చేరిపోయింది. దేశంలో ఇప్పటికీ సరైన ప్రాజరోగ్య వ్యవస్థ లేదు. వ్యవసాయరంగం కుంగి కృషించిపోతోంది. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యాలకు మద్దతు ధరలు అందడం లేదు. విద్య మిధ్యగా మారింది. ఉద్యోగాల కల్పన అంతంత మాత్రంగానే ఉంది. ఈ అసమానతల తొలగింపునకు రాజకీయ సంకల్పం బలంగా ఉండాలి. పారదర్శక విధానాలు ఉంటేనే ప్రజలు కూడా పారదర్శకంగా ఉంటారు. ఇకపోతే ఎంపిల దుబారాను అరికట్టాలి. ప్రజాప్రతినిధులకు ఇచ్చేపెన్షన్లు తీసేయాలి. వారి జీతభత్యాల్లో కోతలు పెట్లాలి. ఇది దుబారాను అరికట్టడం కాగాలదు. అలాగే రాజ్యసభ ఎంపీల కోసం గత రెండేండ్లలో రూ.200 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఎంపీల ప్రయాణ ఖర్చే రూ.63 కోట్లని ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కరోనా వైరస్ విజృంభించిన 2021-22లో రాజ్యసభ సభ్యుల కోసం ప్రభుత్వం వెచ్చించిన మొత్తం రూ.97 కోట్లు. ఇందులో దేశీయ ప్రయాణాల కోసం రూ.28.5 కోట్లు, అంతర్జాతీయ ప్రయాణాల కోసం రూ.1.28 కోట్లు ఖర్చయింది. అదేవిధంగా ఎంపీల జీతాలు రూ.57.6 కోట్లు, మెడికల్ బిల్లులు రూ.17 లక్షలు, ఆఫీసు ఖర్చులు రూ.7.5 కోట్లని పేర్కొన్నారు. ఎంపీల సమాచార సాంకేతిక సహాయం కోసం రూ.1.2 కోట్లు ఖర్చు చేశారు. 2021-23లో మొత్తం రూ.100 కోట్లు ఖర్చు చేసినట్లు సెక్రటేరియెట్ తెలిపింది. రాజ్యసభ ఎంపీల ఖర్చు వివరాలు కోరుతూ మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి గతేడాది దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు అధికారులు జవాబిచ్చారు.



# ఆర్టీసీ కొత్త లోగోను విడుదల చేయలేదు


## సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం అబద్ధం: సజ్జనార్

**హైదరాబాద్, ప్రజానావ:** ప్రభుత్వం ఆదేశాల మేరకు టీఎస్ఆర్టీసీ పేరును టీజీఎస్ఆర్టీసీగా మా ర్చింది. అయితే, టీజీఎస్ఆర్టీసీ లోగో ఇదేనంటూ సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగు తున్నది. ఈ క్రమంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. కొత్త లోగో విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. అధికారికంగా ఇప్పటివరకు కొత్త లోగోను సంస్థ విడుదల చేయలేదన్నారు. కొత్త లోగోను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం చేయలేదన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు టీఎస్ ఆర్టీసీ పేరు ను టీజీఎస్ఆర్టీసీగా మారుస్తూ మంగళవారం ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిం దే. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు టీఎస్ ఆర్టీసీ పేరును టీజీఎస్ఆర్టీసీగా మార్చామని సజ్జనార్ పేర్కొన్నారు. సలహాలు, సూచనలతో పాటు ఫిర్యాదులను కొత్త సోష ల్ మీడియా ఖాతాలో ఇవ్వాలని సూచించారు.

# కీచక కిషన్ సస్పెన్షన్

- విధుల్లో నుంచి తొలగించిన జీహెచ్ఎంసీ
- నివేదిక అందించాలని ఆదేశించిన మేయర్

**హైదరాబాద్, ప్రజానావ:** గాజులరామారంలో ఫీల్డ్ ఆఫీసర్ కిషన్ లీలలు వెలుగులోకి వరావడంతో మేయర్ గద్వాల విజయల క్ష్మి సీరియస్ అయ్యారు. తక్షణ చర్యలకు ఆదేశించారు. కిషన్‌ను సస్పెండ్ చేయడంతో పాటు నివేదిక ఇవ్వాలని ఆదే శించారు. ఓ మహిళా పారిశుధ్య సిబ్బందిని లైంగికంగా వేధించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధిత మహిళకు సంబంధించిన వీడియోలు కూడా బయటకు వచ్చాయి. దాం తో బాధితురాలు మీడియా ముందుకు వచ్చి జరిగిన మొత్తం చెప్పింది. మహిళను వేధించిన ఫీల్డ్ ఆఫీసర్‌పై గ్రేటర్ అధికా రులు చర్యలు తీసుకున్నారు. కిషన్‌ను సస్పెండ్ చేస్తున్నామని ప్రకటించారు. అలాగే గాజులరామారం ఘటనపై మేయర్ గద్వాల విజయలక్ష్మి స్పందించారు. మహిళ ఉద్యోగిని వేధించ డాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఘటనపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌కు ఆదేశాలు జారీచేశారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉండనున్నాయి. ఇప్పటికే కిషన్‌ను విధుల నుంచి తొలగిం చారు. కుత్బుల్లాపూర్ పరిధిలో గల గాజులరామరం 25 సర్కిల్ పరిధిలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా కిషన్ పనిచేస్తు న్నాడు. అక్కడ పనిచేసే ఓ పారిశుధ్య కార్మికురాలిపై కన్నేశా డు. తాను చెప్పినట్టు వినాలని, లేదంటే వేధింపులు తప్పవని బెదిరించాడు. ఓ గదిలోకి తీసుకెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడేవాడు. ఆ తతంగాన్ని ఫోన్‌లో రికార్డ్ చేసేవాడు. ఆ వీడియోలు బయటకు రావడంతో కిషన్ ఆగడాలు వెలుగులోకి వచ్చాయి. ఆ వీడియోలు చూసి ఇతర కార్మికులు ప్రశ్నించారు. ఎవరికి చెప్పొద్దని డబ్బు ఆశ చూపాడు. 14 మందికి తలా రూ.10 వేల చొప్పున ముట్ట జెప్పాడు. అయినప్పటికీ ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. అతనిపై చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఇప్పటికే విధుల నుంచి తప్పించారు. పూర్తి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.



# పారిశుధ్య కార్మికురాలిపై అత్యాచారం

- వీడియో తీసి పైశాచికానందం
- సోషల్ మీడియాలో ప్రత్యక్షం
- కామాంధుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హైదరాబాద్, ప్రజానావ:** కామంతో కళ్ళు మూసుకుపోయిన ఓ అధికారి బరితెగించాడు.. ఒళ్ళు మరిచి లైంగిక దాడికి పాల్పడ్డాడు. పైగా వీడియో రికార్డు చేసి, వేధింపులకు పాల్పడ్డాడు. ఈ అమానుష ఘటన బల్దియా పరిధిలోని గాజులరామారంలో వెలుగు చూసింది. సర్కిల్‌లో మున్సిపల్ శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కిషన్.. తన కింద పని చేసే ఓ పారిశుధ్య కార్మికురాలిపై కన్నేశాడు. తాను చెప్పినట్లు వినాలని ఆమెను బెదిరించాడు. అంతేకాదు విధి నిర్వహణలో ఇబ్బందులు పెట్టాడు. అధికారి వేధింపులు భరించలేక నరకయాతన అనుభవిస్తున్న కార్మికురాలు అతని చెరలో పడక తప్పలేదు. రోజు పనికి వచ్చిన ఆమెను ఓ గదిలోకి తీసుకెళ్లి లైంగికంగా వేధించాడు. అంతటితో ఆగకుండా ఈ తతంగమంతా తన ఫోన్‌లో రికార్డు చేసి.. అవి మళ్లీ మళ్లీ చూస్తూ నేత్రానందం పొందాడు. ఈ క్రమంలో కిషన్ లైంగిక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తోటి కార్మికుల ఫోన్‌లో కూడా వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. అవన్నీ చూసిన కార్మికులు ఏంటని ప్రశ్నించారు. దీంతో ఎవరికీ చెప్పొద్దంటూ ఒక్కొక్క కార్మికుడికి 10వేల చొప్పున దాదాపు 14 మందికి డబ్బులు ఇచ్చి కామాంధుడు కిషన్ వారి నోరు మూయించాడు. కూకట్‌పల్లి మహిళ ఐఏఎస్ అధికారిణి జోనల్ కమిషనర్ ఉన్న చోట ఈ దారుణం వెలుగు చూసింది. ఆమె పరిధిలో పని చేస్తున్న ఓ మహిళా పారిశుధ్య కార్మికురాలిపై ఇంత దారుణం జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం విడ్డురంగా ఉందని మహిళా కార్మికులు అంటున్నారు.

# ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

## చర్యలు తీసుకోవాలన్న దంపతులు

**హైదరాబాద్, ప్రజానావ:** మధురానగర్ పోలీసుల తీరు వివాదాస్పదమైంది. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మాధవిపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌తో పాటు.. వెస్టుజోన్ డీసీపీ విజయ్‌కుమార్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వెళ్లిన దంపతులను కులంతో పేరుతో దూషించడంతో పాటు వారిపట్ల అనుచితంగా ప్రవర్తించి మహిళా బాధితురాలిని కాలితో తన్ని అవమానించిందని బాధితులు బుధవారం ఎస్సీఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్ కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈనెల 17వ తేది రాత్రి 9గంటల ప్రాంతంలో ఎర్రోళ్ల రమేష్ మధురానగర్‌లోని మధురావైన్స్‌కు మద్యం కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. అక్కడ డబ్బులు చెల్లించే విషయంలో వైన్‌షాపు సిబ్బందికి అతడికి వివాదం తలెత్తింది. దాంతో వైన్‌షాపు సిబ్బంది రమేష్‌ను కొట్టారు. ఈ విషయంపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా ఆస్పత్రికి వెళ్లి గాయాలు చూపించి ఎమ్ఎల్‌సీ (మెడికోలీగల్ కేసు) తీసుకురమ్మని తెలిపారు. అందు కోసం ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి రమేష్ భార్య సాజిదాబేగం వెళ్లారు. ఈలోపు కానిస్టేబుల్ ఫోన్‌చేసి వైన్‌షాపు వద్దకు రమ్మన్నాడు. దాంతో ఇద్దరూ వైన్‌షాపునకు వచ్చారు. అక్కడకు రాగానే తన భార్యపట్ల వారు గుసగుసలాడారని, దీంతో ఆమె ఆవేశంలో వారితో వాగ్వాదానికి దిగిందని, ఆ సమయంలో వారు తన భార్యతో అసభ్యంగా ప్రవర్తించారని చెప్పాడు. అనంతరం కానిస్టేబుల్ రమేష్, సాజిదాను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఎస్ఐ ఏ.మాధవిరెడ్డి కేసు వివరా లు తీసుకునే క్రమంలో అసభ్యంగా మాట్లాడిందని, తమపై కోపంతో తనను కొట్టిందని, కాలుతో తన ప్రైవేట్ ప్రదేశంలో తన్నిందని సాజిదా తన భర్తతో కలిసి వెళ్లి ఎస్సీఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదుచేశారు. వైన్‌షాపు నిర్వాహకులపై ఒక కేసు నమోదు చేసి, తమపై రెండు కేసులు నమోదు చేసిందని తెలిపారు. తమపై దాడిచేసి కులం పేరుతో దూషించిన మహిళా ఎస్ఐ మాధవిపై చర్యలు తీసుకో వాలని కోరుతూ ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించిన ఎర్రోళ్ల రమేష్ సాజిదాలు వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్‌కు కూడా ఫిర్యాదు చేశారు.

ఈ విషయంపై మధురానగర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి స్పందిస్తూ.. రమేష్ సాజిదా బేగంలో తమ సిబ్బందిపై అసత్య ప్రచారం చేస్తున్నారని, అలాంటి ఘటన పోలీస్ స్టేషన్‌లో జరగలేదని వివరించారు.

www.prajanaava.in | హైదరాబాద్ శుక్రవారం, మే 24, 2024 | ప్రజానావ ప్రతి అక్షరం జనం కోసం..



# కేకేఆర్‌ను 'ఢీ' కొట్టెదెవరో?

## నేడే హైదరాబాద్, రాజస్థాన్ క్వాలిఫయర్-2 పోరు

- గెలుపు జోష్‌లో రాయల్స్
- గాడిన పడకుంటే సన్‌రైజర్స్ కథ కంచికే..
- ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ సత్తా చాటడం కీలకం

**చెన్నై:** ఐపీఎల్ 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగే క్వాలిఫయర్-2లో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టే ఆదివారం కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్)తో ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. దాంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. ఓవైపు కేకేఆర్‌తో క్వాలిఫయర్-1లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలవ్వగా.. మరోవైపు రాజస్థాన్ రాయల్స్.. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆర్‌సీబీని ఓడించి రెట్టించిన ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. అంతేకాకుండా స్పిన్‌కు అనుకూలంగా ఉండే చెపాక్ మైదానానికి తగ్గట్లుగా రాజస్థాన్ రాయల్స్‌లో అద్భుత స్పిన్నర్లు ఉన్నారు. లోకల్ భాయ్ అశ్విన్‌తో పాటు యుజ్వేంద్ర చాహల్‌ను ఎదుర్కోవడం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు బిగ్ ఛాలెంజ్. ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే సన్‌రైజర్స్ హైదరాబాద్ స్థాయికి మించిన ప్రదర్శన చేయాలి. ముఖ్యంగా ఆ జట్టు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ సత్తా చాటడం కీలకం. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లలో ఈ ఇద్దరే కీలక పాత్ర పోషించారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో రికార్డ్ విజయాలు అందించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ట్రావిస్ హెడ్(533, అభిషేక్ శర్మలే(470) టాప్ స్కోరర్లుగా కొనసాగుతున్నారు. చాహల్, బౌల్ట్, అశ్విన్ వంటి ప్రమాదకర బౌలర్లను ఎదుర్కొని భారీ స్కోర్ చేయాలంటే ఈ ఓపెనింగ్ జోడీ రాణించాల్సిందే.

ఈ ఇద్దరితో పాటు హెన్రీచ్ క్లాసెన్(413) సత్తా చాటితే సన్‌రైజర్స్‌కు తిరుగు ఉండదు. రాహుల్ త్రిపాఠి, నితీష్ కుమార్ రెడ్డిలు తమ జోరును కొనసాగించాల్సి ఉంది. నితీష్ కుమార్ రెడ్డి రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 76లి పరుగులతో సత్తా చాటాడు. మరోసారి అతను అదే తరహా ప్రదర్శన కొనసాగిస్తే సన్‌రైజర్స్ బ్యాటింగ్‌కు తిరుగుండదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్‌లో ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, నటరాజన్ రాణిస్తున్నా ఇతర బౌలర్లను నుంచి సహకారం లభించడం లేదు. వానిందు హసరంగా స్థానంలో జట్టులోకి వచ్చిన విజయకాంత్ వియాస్కంత్ అంచనాలను అందుకోలేకపోతున్నాడు. అతని స్థానంలో గ్లేన్ ఫిలిప్స్‌ను తీసుకోవడం ఉత్తమం. సన్వీర్ సింగ్‌కు బదులు జయదేవ్ ఉనాద్కత్‌ను ఆడిస్తే బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ బలం పెరుగుతోంది. పవర్ ప్లేలోనే రాజస్థాన్ రాయల్స్ డేంజరస్ బ్యాటర్లు యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌లను ఔట్ చేస్తే మ్యాచ్‌పై పట్టు చిక్కుతుంది. ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉన్న నేపథ్యంలో పకడ్బందీ ప్రణాళికలతో బరిలోకి దిగడం చాలా ముఖ్యం.

# ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పిన దినేశ్ కార్తీక్

**బెంగళూరు:** ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓడిపోయింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో 4 వికెట్ల తేడాతో ఓడిన ఆర్సీబీ భారంగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. కాగా ఈ పరాజయం తర్వాత సీనియర్ ప్లేయర్, ఆర్సీబీ వికెట్ కీపర్ దినేష్ కార్తీక్ తీసుకున్నాడు. ఈ ఐపీఎల్‌లో ట్రోఫీని గెలుచుకోవడం ద్వారా ఆర్‌సీబీకి వీడ్కోలు పలకాలని దినేష్ కార్తీక్ ఆశించాడు. కానీ నిర్ణయాత్మక మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో జట్టు 2వ క్వాలిఫయర్‌కు అర్హత సాధించింది. ఆర్సీబీ జట్టు నిష్క్రమించింది. ఆ తర్వాత దినేష్ కార్తీక్ కూడా తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. దినేష్ కార్తీక్ తన 17 ఏళ్ల ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 6 జట్లకు ఆడాడు. 2013లో ముంబై ఇండియన్స్ తరపున ట్రోఫీని గెలుచుకున్నాడు. ఆ తర్వాత పలు జట్లకు ఆడినా టైటిల్ గెలవలేకపోయాడు. ముఖ్యంగా ఆర్‌సీబీకి ట్రోఫీని అందించాలన్న డీకే కల కలగానే మిగిలిపోయింది. దినేష్ కార్తీక్ తన కెరీర్‌ను 2008లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్) తరపున ఆడడం ద్వారా ప్రారంభించాడు. 2011లో కింగ్స్ పంజాబ్ (ప్రస్తుతం పంజాబ్ కింగ్స్) తరపున ఆడాడు. 2012లో ముంబై ఇండియన్స్‌లో భాగమైన డీకే 2014లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు తిరిగి వచ్చాడు. 2015లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిథ్యం వహించాడు. 2016-17లో గుజరాత్ లయన్స్ తరపున ఆడిన దినేష్ కార్తీక్ 2018 నుండి 2021 వరకు కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. ఐపీఎల్‌లో మొత్తం 257 మ్యాచ్‌లు ఆడిన దినేష్ కార్తీక్ 22 అర్ధ సెంచరీలతో మొత్తం 4842 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 97 పరుగులు.



## దినేశ్ కార్తీక్ జీవితం స్ఫూర్తి దాయకం

దినేశ్ కార్తీక్ జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి దాయకం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దినేశ్ కార్తీక్ రీఎంట్రీ ఇచ్చినట్లు ప్రపంచంలో మరే క్రికెటర్ కూడా కమ్ బ్యాక్ ఇవ్వలేదు. ధోనీ రాకతో టీమిండియా అవకాశాలు సన్నగిల్లగా.. వ్యక్తిగత జీవితంలో కట్టుకున్న భార్య, ప్రాణ స్నేహితుడు దారుణంగా మోసం చేశారు. దాంతో అతను పిచ్చోడిలా మారిపోయాడు. అయితే దీపిక్ పల్లికల్ అందించిన ప్రేమ అతన్న బౌన్స్ బ్యాక్ అయ్యేలా చేసింది. దినేశ్ కార్తీక్ టీమిండియా సెకండ్ వికెట్ కీపర్‌గా తమిళనాడు కెప్టెన్‌గా అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న టైమ్‌లో అతని టీమ్‌మేట్ మురళీ విజయ్.. కార్తీక్ మొదటి భార్యతో ఎఫైర్ పెట్టుకున్నాడు. ఈ విషయం కార్తీక్‌కు తప్పా తమిళనాడు టీమ్ మొత్తానికి తెలుసు. ఒకరోజు అతని మొదటి భార్య ఈ విషయాన్ని కార్తీక్‌కు తెలియజేసింది. మురళీ విజయ్ కారణంగా గర్భం దాల్చినట్లు చెప్పి విడాకులు ఇవ్వాలని కోరింది. విడాకులు తీసుకున్న ఆమె మురళీ విజయ్‌తో సహజీవనం మొదలుపెట్టింది. ఆ టైమ్‌లో విజయ్.. సీఎస్‌కే, టీమిండియా ఓపెనర్‌గా రాణిస్తున్నాడు. ఈ ఊహించని పరిణామంతో దినేశ్ కార్తీక్ డిప్రెషన్‌కు లోనయ్యాడు. అతని ప్రదర్శన కూడా దెబ్బతిన్నది. టీమిండియాలో చోటుతో పాటు తమిళనాడు కెప్టెన్సీ బాధ్యతలను కోల్పోయాడు. ఐపీఎల్‌లోనూ దారుణంగా విఫలమయ్యాడు. ఈ బాధలను భరించలేక ఆత్మహత్యాయత్నం చేశాడు. జిమ్‌కు వెళ్లడం మానేసాడు. ఈ విషయం తెలుసుకున్న దినేశ్ కార్తీక్ ట్రైనర్.. అతని ఇంటికెళ్లి వ్యక్తిగతంగా కలిసాడు. జీవితంపై ఆశలు పెంచి మళ్లీ ట్రైనింగ్ మొదలుపెట్టేలా చేసాడు. దినేశ్ కార్తీక్‌కు అక్కడే ట్రైనింగ్ తీసుకుంటున్న భారత స్క్వాష్ ప్లేయర్ దీపికా పల్లికల్ పరిచయమైంది. దినేశ్ కార్తీక్ కథను తెలుసుకొని పల్లికల్ చలించిపోయింది. ట్రైనర్‌తో కలిసి అతనికి కౌన్సిలింగ్ ఇవ్వడం మొదలుపెట్టింది. పల్లికల్ పరిచయం కార్తీక్ జీవితానికి ఊపిరి అయింది. డొమెస్టిక్ మ్యాచ్‌ల్లో సత్తా చాటాడు. భారత జట్టుకు ఎంపికవ్వడంతో పాటు కేకేఆర్ కెప్టెన్సీ అందుకున్నాడు. దీపికా పల్లికల్‌ను పెళ్లి చేసుకున్న కొన్నాళ్లకు టీమిండియాలో అతని స్థానాన్ని రిషభ్ పంత్ భర్తీ చేసాడు. మళ్లీ కష్టాలు మొదలయ్యాయి.



## హార్దిక్, నటాషాల మధ్య విభేదాలు!

**ముంబై:** హార్దిక్ పాండ్యా సారథ్యంలో ముంబై ఇండియన్స్ దారుణ ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఇక హార్దిక్ పాండ్యా క్రికెట్ కెరీర్‌లో ఇది చెత్త కాలమని కూడా చెప్పవచ్చు. ముంబై ఇండియన్స్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి హార్దిక్ పాండ్యా ఏదో ఒక కారణంతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఐపీఎల్‌లో అతను మంచి ప్రదర్శన చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. ఐదుసార్లు టైటిల్ నెగ్గిన ముంబై ఇండియన్స్ జట్టు లీగ్ రౌండ్ లోనే ముగించాల్సి వచ్చింది. ఇప్పుడు టీ20 ప్రపంచకప్‌లో హార్దిక్ పాండ్యాకు వైస్ కెప్టెన్సీ దక్కింది. అతని నుంచి మంచి ఇన్నింగ్స్‌ను ఆశిస్తున్నాను. ఇవన్నీ ఇలా ఉండగా ఇప్పుడు హార్దిక్ పాండ్యా వ్యక్తిగత జీవితంలోను సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. భార్య నటాషా స్టాంకోవిచ్ తో హార్దిక్ కు విభేదాలు తలెత్తాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ విడిపోయారని నెట్టింట ఊహాగానాలు వినిపిస్తున్నాయి. క్రికెట్‌లో ఎక్కువగా మాట్లాడుకునే జంట హార్దిక్-నటాషా. ఈ జంట ప్రతి క్షణాన్ని సోషల్ మీడియాలో అప్‌డేట్ చేసుకోవడం అభిమానులు చూశారు. ఇద్దరూ 2020లో పెళ్లి చేసుకున్నారు. పిల్లలు కూడా ఉన్నారు. అయితే ఉన్నట్లుండి వీరి రిలేషన్ షిప్ పై ఒక్కసారిగా రూమర్స్ వస్తున్నాయి. ఐపీఎల్ 2024 సీజన్ మొత్తంలో నటాషా మైదానంలో కనిపించలేదు. హార్దిక్ పాండ్యాకు ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ ఉన్నప్పటికీ, నటాషా మైదానంలో కనిపించలేదు. హార్దిక్ పాండ్యా బ్యాడ్ టైమ్‌లో ఉన్నప్పుడు, అతనికి సపోర్టు ఇవ్వడానికి నటాషా ఎందుకు మైదానంలోకి రావడం లేదనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ఇక మార్చి 4 నటాషా పుట్టినరోజు. అప్పుడు హార్దిక్ పాండ్యా సోషల్ మీడియాలోనూ తన భార్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదు. దీంతో ఈ బ్రేకప్ రూమర్స్ కు మరింత బలం చేకూరింది. మరోవైపు, నటాషా తన ఇన్‌స్టాగ్రామ్ బయో నుండి పాండ్యా అనే ఇంటిపేరును తొలగించింది. అలాగే గత కొన్ని రోజులుగా హార్దిక్‌తో ఉన్న ఫోటోలను అసలు షేర్ చేసుకోవడం లేదు. దీంతో బ్రేకప్ రూమర్లు నెట్టింట తెగ వైరలవుతున్నాయి.

# ఓటమితో కుంగిపోయిన ఆర్సీబీ ఆటగాళ్లు

**బెంగళూరు:** ఐపీఎల్ 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ఛాలెంజ్ ముగిసింది. ఈ లీగ్‌లో వరుసగా ఆరు మ్యాచ్‌లు గెలిచి ప్లేఆఫ్స్‌లోకి దూసుకెళ్లింది ఆర్సీబీ. దీంతో ఆ జట్టుపై భారీ అంచనాలు పెట్టుకున్నారు ఫ్యాన్స్. అయితే ఐపీఎల్ 17వ సీజన్‌లో కూడా కోహ్లీ టీమ్ కు నిరాశే ఎదురైంది. ఎలిమినేటర్ రౌండ్‌లో రాజస్థాన్ రాయల్స్ 4 వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఓడించింది. ఈ మ్యాచ్‌లో ఓటమి అభిమానులతో పాటు ఆటగాళ్లను కూడా బాధించింది. ఓటమి అనంతరం డ్రెస్సింగ్ రూమ్ నుంచి ఓ వీడియో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన ప్రతి అభిమాని కంటతడి పెట్టుకుంటారు. ఫ్రాంచైజీ ఈ వీడియోని ఖాతాలో షేర్ చేసింది. మ్యాచ్ ఓడిన తర్వాత ఆటగాళ్ల మానసిక స్థితి ఈ వీడియోలో కనిపిస్తోంది. రాజస్థాన్ చేతిలో ఓటమి తర్వాత జట్టు మొత్తం నిరుత్సాహంగా మైదానాన్ని వీడింది. అయితే డ్రెస్సింగ్ రూమ్‌కి చేరుకోగానే వాతావరణం ఒక్కసారిగా విషాదంగా మారింది. మూడున్నర నిమిషాలఈ వీడియోలో అన్నీ రివీల్ అయ్యాయి. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మాక్స్‌వెల్ ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో డ్రెస్సింగ్ రూమ్‌లోకి రాగానే గట్టిగా డోర్‌ను కొట్టేశాడు. ఇక కింగ్ కోహ్లీ నిరాశతో తన మొబైల్ ఫోన్ వైపు చూస్తూనే ఉన్నాడు. కనీసం తల కూడా పైకి ఎత్తలేకపోయాడు. ఆటగాళ్ళు ఒకరికొకరు దూరంగా నిశ్శబ్దంగా కూర్చున్నారు. ఎవరూ ఎవరితోనూ మాట్లాడలేదు. మేనేజ్ మెంట్ సిబ్బంది కూడా నిరాశగా కనిపించారు. ఫాఫ్ డుప్లెసిస్ కూడా ఆవేదనతో జట్టులో ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత తమ జట్టును ప్రోత్సహించిన అభిమానులందరికీ కోహ్లీ ధన్యవాదాలు తెలిపాడు. దినేష్ కార్తీక్ కూడా తన మనసులోని భావాలను బయటపెట్టాడు.



ఇక ఈ మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచిన రాజస్థాన్ ఆర్సీబీని బ్యాటింగ్ కు ఆహ్వానించింది. అయితే బెంగళూరు టీమ్ ధాటిగా ఆడలేకపోయింది. కీలక సమయాల్లో ఆటగాళ్లు వికెట్లు కోల్పోయారు. అలాగే రెండో ఇన్నింగ్స్‌లో మంచు కురవడంతో బౌలర్లు విఫలమయ్యారు. బ్యాడ్ ఫీల్డింగ్ రాజస్థాన్‌పై ఒత్తిడి పెంచలేకపోయింది. అయినా ఆర్సీబీ 19వ ఓవర్ వరకు పోరాడింది.

# అంబటి రాయుడిపై ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఫైర్!

**హైదరాబాద్, ప్రజానావ:** టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడిపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 4 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి ఇంటిదారి పట్టింది. అసలే తమ అభిమాన జట్టు ఓడిపోయిందనే బాధలో ఉన్న ఆర్‌సీబీ ఫ్యాన్స్‌కు రాయుడు మాటలు మరింత కోపాన్ని తెప్పించాయి. దాంతో సోషల్ మీడియా వేదికగా ఈ స్టార్ ఆటగాడిని ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఏకీపారేస్తున్నారు. జుగుప్సాకరమైన రీతిలో ట్రోల్ చేస్తున్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో సంచలన ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ.. అసాధారణ విజయంతో పాటు ప్లే ఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకుంది. వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి అసాధ్యమనుకున్న ప్లే ఆఫ్స్ బెర్త్‌ను సుసాధ్యం చేసుకుంది. దాంతో ఆర్‌సీబీ ఆటగాళ్లతో పాటు అభిమానులు తెగ సంబరాలు చేసుకున్నారు. చెన్నై ఓడిపోయిందనే బాధ ఒకవైపు.. ఆర్‌సీబీ సంబరాలు మరోవైపు రాయుడికి ఆగ్రహాన్ని తెప్పించాయి. అప్పుడే ఆర్‌సీబీ



విజయాన్ని రాయుడు ఎగతాళి చేస్తూ మాట్లాడాడు. అంతేకాకుండా ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడాలని కోరుకున్నాడు. తాజాగా రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో మరోసారి తన అక్కసును వెళ్లగక్కాడు. సంబరాలు, దూకుడుతో ఐపీఎల్ ట్రోఫీలను గెలవలేరని, కీలక మ్యాచ్‌ల్లో విజయం సాధించాలని ఎద్దేవా చేశాడు. 'సంబరాలు, దూకుడుతో ఐపీఎల్ ట్రోఫీలు గెలవలేరు. టైటిల్ సాధించాలంటే ప్లేఆఫ్స్‌లో బాగా ఆడాలి. కీలక మ్యాచ్‌లు గెలవాలి' అని రాయుడు అన్నాడు. ఈ వ్యాఖ్యలు ఆర్‌సీబీ అభిమానులు తీవ్రంగా బాధించాయి. రాయుడు అంతర్జాతీయ క్రికెటర్ ఎలా అయ్యాడో? అర్థం కావడం లేదని, అతను ఇంకా చిన్న పిల్లాడిలా ప్రవర్తిస్తున్నాడని మండిపడుతున్నారు. ప్లే ఆఫ్స్‌కు ఏ మాత్రం అవకాశం లేని ఓ జట్టు.. అసాధారణ ప్రదర్శనతో వరుస విజయాలు సాధించి ఫలితాన్ని రాబట్టినప్పుడు సంబరాలు చేసుకోవడంలో తప్పు ఏం ఉందని ప్రశ్నిస్తున్నారు. ఇక రాయుడు ఆర్‌సీబీ సంబరాలను అపార్థం చేసుకున్నాడని, సీఎస్‌కే కాకుండా ఆ పరిస్థితుల్లో మరే జట్టు ఉన్నా అలానే సంబరాలు చేసుకునేవారని స్పష్టం చేస్తున్నారు. ఈ విషయాన్ని రాయుడు ఎందుకు అర్థం చేసుకలేకపోతున్నాడో తమకు అర్థం కావడం లేదంటున్నారు. ఇలాంటి నోటి దురుసుతోనే రాయుడు తన కెరీర్‌ను నాశనం చేసుకున్నాడని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ట్విటర్ అంబటి రాయుడు ట్యాగ్ ట్రెండ్ అవుతోంది.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116